56 అడుగుల ఉగ్రరూపం..!

భయం గుప్పెట్లో భద్రాద్రి..!

అష్టదిగ్బంధంలో భద్రాచలం..!

# గోదారి గర్జన






ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 02, ఆగస్టు 2026 | 16 పేజీలు


కలెక్టర్ రంగంలో.. మంత్రులు ఎక్కడ..?

## గోదారి తగ్గినా.. ముప్పు వీడలేదు..!

కొనసాగుతున్న మూడో ప్రమాద హెచ్చరిక

నాలుగు గంటల ఉత్కంఠ.. తర్వాత ఊరట..!

పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలింపు

వేల ఎకరాల్లో పంటలు వరదపాలు

ఏజెన్సీతో తెగిపోయిన రాకపోకలు..!

లోతట్టు ప్రాంతాల్లో నీళ్లే నీళ్లు..!

గోదావరి తగ్గుమొఖం పట్టిన ..

ముప్పు మాత్రం తగ్గలేదు..!

ఎమర్జెన్సీ డేంజర్ బెల్ దాటి గోదారమ్మ..!





భద్రాచలం,ఆగస్టు 1 (ప్రభాతవార్త): గోదావరి మరోసారి తన ఉగ్రరూపాన్ని చూపించింది. భద్రాచలం వద్ద డేంజర్ బెల్ మోగించి, మూడో ప్రమాద హెచ్చరికను దాటి 56.10 అడుగుల నీటిమట్టానికి చేరుకోవడంతో భద్రాద్రి ఏజెన్సీ మొత్తం భయాందోళనలకు గురైంది.2022 సంవత్సరం పునరావృతం అవుతుందా అనే ఆందోళనలో అధికారులు, ఇటు ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి 12.15 గంటలకు 53 అడుగుల వద్దకు చేరుకోగానే జిల్లా కలెక్టర్ అంకిత్ మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. సెలవుల్లో ఉన్న సిబ్బందిని సైతం అత్యవసరంగా విధుల్లోకి పిలిపించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది.శనివారం ఉదయం 11 గంటలకు గోదావరి 56.10 అడుగులకు చేరి సుమారు 15.96 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహంతో ఉప్పొంగింది.

2 లో

## పెట్టుబడుల పేరిట భారీ దందా..!

భారీ పెట్టుబడి మోసం కేసును ఛేదించిన జిల్లా పోలీసులు

ప్రధాన నిందితుడి అరెస్టు.. 35 వాహనాలు స్వాధీనం

వివరాలు వెల్లడించిన కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త):** అధిక లాభాలు.. భారీ రాబడులు.. కాంట్రాక్ట్ పనుల్లో భాగస్వామ్యం పేరుతో అమాయకులను నమ్మించి రూ.52 కోట్ల మేర పెట్టుబడులు వసూలు చేసిన భారీ ఆర్థిక మోసం కేసును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఛేదించారు. నెలకు నాలుగు శాతం లాభం వస్తుందని, పెట్టుబడికి పూర్తి భద్రత ఉంటుందని నమ్మించి కోట్ల రూపాయలు వసూలు చేసిన ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్ కేరళ రాష్ట్రంలో అరెస్టు చేసి, అతని వద్ద నుంచి నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలతో పాటు భవనం, ప్లాట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు.





2లో

## బయటపడ్డ రేగా భాగోతం...

యువతిపై లైంగిక వేధింపులకు రేగాపై కేసు..

2లో

ఉద్యోగం, పెళ్లి పేరుతో మోసం..

వీడియోలు తీసి బ్లాక్ మెయిల్

రియల్ ఎస్టేట్ పేరుతో డబ్బులు కొట్టేశారని యువతి ఫిర్యాదు

కలకలం రేపిన రేగా వ్యవహారం

రేగాను అరెస్ట్ చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



**కొత్తగూడెం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. ఉద్యోగం ఇప్పిస్తానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ యువతిని లైంగికంగా వేధించారని ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నెల 26న హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటని రాజకీయ మేధావులు మండిపడుతున్నారు.

వెలుగుమట్ల ఇండ్లు కూల్చివేత

## రాజ్యాంగ విరుద్ధం

సంపూర్ణ న్యాయం చేయకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి

బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్



ఖమ్మం ప్రభాత వార్త : వెలుగు మట్ల ఇండ్లు కూల్చివేత రాజ్యాంగ విరుద్ధమని, వెలుగుమట్ల బాధితులకు సంపూర్ణ న్యాయం చేయకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. వెలుగు మట్ల మిగిలిన భూదాన బాధితులం దరికీ వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలని వేలాది మందితో జేఏసీ జండాలతో ఖమ్మంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మయూరి సెంటర్ నుంచి వైరా రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.

2లో

# గోదారి గర్జన..!

**56 అడుగుల ఉగ్రరూపం..! భద్రాద్రి భయగుప్పెట్లో..!**
**గోదారి తగ్గినా.. ముప్పు వీడలేదు..!**
**అష్టదిగ్బంధంలో భద్రాచలం..!**
**కొనసాగుతున్న మూడో ప్రమాద హెచ్చరిక**
**భయగుప్పెట్లో భద్రాద్రి ఏజెన్సీ..!**
**నాలుగు గంటల ఉత్కంఠ.. తర్వాత ఊరట..!**
**పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలింపు**
**వేల ఎకరాల్లో పంటలు వరదపాలు**
**కలెక్టర్ రంగంలో.. మంత్రులు ఎక్కడ..?**
**ఏజెన్సీతో తెగిపోయిన రాకపోకలు..!**
**లోతట్టు ప్రాంతాల్లో నీళ్లే నీళ్లు..!**
**గోదావరి తగ్గుముఖం పట్టిన .. ముప్పు మాత్రం తగ్గలేదు..!**
**ఏజెన్సీలో ఎమర్జెన్సీ డేంజర్ బెల్ దాటి గోదారమ్మ..!**

భద్రాచలం,ఆగస్టు 1 (ప్రభాతవార్త): గోదావరి మరోసారి తన ఉగ్రరూపాన్ని చూపించింది. భద్రాచలం వద్ద డేంజర్ బెల్ మోగించి, మూడో ప్రమాద హెచ్చరికను దాటి 56.10 అడుగుల నీటిమట్టానికి చేరుకోవడంతో భద్రాద్రి ఏజెన్సీ మొత్తం భయాందోళనలకు గురైంది.2022 సంవత్సరం పునరావృతం అవుతుందా అనే ఆందోళనలో అధికారులు, ఇటు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి 12.15 గంటలకు 53 అడుగుల వద్దకు చేరుకోగానే జిల్లా కలెక్టర్ అంకిత్ మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. సెలవుల్లో ఉన్న సిబ్బందిని సైతం అత్యవసరంగా విధుల్లోకి పిలిపించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది.శనివారం ఉదయం 11 గంటలకు గోదావరి 56.10 అడుగులకు చేరి సుమారు 15.96 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహంతో ఉప్పొంగింది.



మధ్యాహ్నం రెండు గంటల వరకు అదే స్థాయిలో నిలకడగా కొనసాగిన వరద, అనంతరం స్వల్పంగా తగ్గి రాత్రి 8. గంటలకు 54.50అడుగులకు చేరుకొని 15,02,258 క్యూసెక్కుల నీరు భద్రాచలం గోదావరి వద్ద ప్రవహిస్తున్నది. ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, మేడిగడ్డ, ఏటూరునాగారం వైపు వర్షాలు తగ్గడంతో వరద ఉధృతి క్రమంగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండటంతో ప్రజలు పునరావాస కేంద్రాలనే ఆశ్రయించాలని హెచ్చరిస్తున్నారు. భద్రాచలానికి నలుమూలాల జాతీయ రహదారులపై వరద నీరు చేరడంతో ఏజెన్సీతో సంబంధాలు సంభవించిపోయాయి. గోదావరి ఉధృతితో భద్రాచలం-కూనవరం ప్రధాన రహదారితో పాటు పలు లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. భద్రాద్రి ఏజెన్సీకి రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేక గ్రామాలకు రవాణా నిలిచిపోగా, ప్రజలు అత్యవసర సేవల కోసం కూడా ఇబ్బందులు పడుతున్నారు. వేలాది ఎకరాల్లో పత్తి తదితర పంటలు నీటమునిగాయి.

**-ప్రజల మధ్య జిల్లా కలెక్టర్ అంకిత్ :**

స్వయంగా గోదావరి స్నానఘాట్, కరకట్ట, కూనవరం రహదారులను పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, భోజనం, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధం, గర్భిణులు, బాలింతలు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వరద నీటిలోకి ఎవరూ వెళ్లరాదని, సెల్ఫీలు, చేపల వేట, పడవ ప్రయాణాలకు పూర్తిగా నిషేధం విధించారు.



**మంత్రుల జాడ ఎక్కడ..?**

భద్రాద్రి ఏజెన్సీని వరదలు ముంచెత్తి ప్రజలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని ఆందోళనకు గురవుతున్న వారికి నేనున్నాను అని భరోసా కల్పించాల్సిన జిల్లా మంత్రులు ఎక్కడ కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎంతో అనుభవజ్ఞులైన అనేక వరదల్లో, విపత్కర పరిస్థితులలో పనిచేసిన సీనియర్ మంత్రులు కనీసం ప్రజలకు భరోసా కల్పిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించడం కానీ,ఇటు ప్రజలను అటూ పంటలు నష్టపోయిన రైతులకు కానీ భరోసా కల్పిస్తూ ఒక ప్రకటన కూడా చేయకపోవటం శోచనీయం. గత ప్రభుత్వాల హయాంలో వరదల సమయంలో మంత్రులు, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చేవారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ప్రజల మధ్య ఉండాల్సిన ప్రజాప్రతినిధులు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది.

**-అప్రమత్తంగానే ఉండాలని హెచ్చరిక:**

గోదావరి తగ్గుముఖం పట్టినా ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు తిరిగి ఇళ్లకు వెళ్లకుండా,అధికారుల సూచనలు వచ్చే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచిస్తున్నారు. అదే విధంగా గోదావరి వచ్చి తగ్గిన తర్వాత ముంపు ప్రాంతాలలో అంటువ్యాధులు వ్యాప్తిచెందే అవకాశం ఉన్నందున పరిసరాలు శుభ్రం చేసుకొని, శుద్ధిచేసిన నీటిని తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# పెట్టుబడుల పేరిట భారీ దందా..!

**భారీ పెట్టుబడి మోసం కేసును ఛేదించిన జిల్లా పోలీసులు**
**ప్రధాన నిందితుడి అరెస్టు..**
**నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలు స్వాధీనం**
**వివరాలు వెల్లడించిన కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ**

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 (ప్రభాతవార్త): అధిక లాభాలు.. భారీ రాబడులు.. కాంట్రాక్ట్ పనుల్లో భాగస్వామ్యం పేరుతో అమాయకులను నమ్మించి రూ.52 కోట్ల మేర పెట్టుబడులు వసూలు చేసిన భారీ ఆర్థిక మోసం కేసును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు ఛేదించారు. నెలకు నాలుగు శాతం లాభం వస్తుందని, పెట్టుబడికి పూర్తి భద్రత ఉంటుందని నమ్మించి కోట్ల రూపాయలు వసూలు చేసిన ప్రధాన నిందితుడు బేతంపూడి భరత్ కుమార్ కేరళ రాష్ట్రంలో అరెస్టు చేసి, అతని వద్ద నుంచి నేరార్జిత ఆస్తులుగా గుర్తించిన 35 వాహనాలతో పాటు భవనం, ప్లాట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు.
లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 134/2026 కేసులో బాధ్యాలి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలు, బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక వివరాలను విశ్లేషించిన అనంతరం వెలుగులోకి వచ్చిన విషయాలు సంచలనం సృష్టించాయి.

**ఐటీసీ కాంట్రాక్టర్‌నంటూ నమ్మించి...**

భద్రాచలం ఐటీసీ పేపర్ బోర్డ్స్‌లో తాను లేబర్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని, తనతో భాగస్వామిగా చేరితే కాంట్రాక్ట్ పనుల్లో పెట్టుబడులు పెట్టించి భారీ లాభాలు అందిస్తానని నిందితుడు పలువురిని నమ్మించినట్లు పోలీసులు తెలిపారు. కాంట్రాక్ట్ వ్యాపారం పేరుతో పెట్టుబడులు తీసుకుని, నెలనెలా నాలుగు శాతం లాభం ఇస్తామని హామీ ఇవ్వడంతో అనేక మంది పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టినట్లు విచారణలో తేలింది.

**నకిలీ ఒప్పందాలతో విశ్వాసం.. చివరకు మోసం**

బాధితులకు నమ్మకం కలిగించేందుకు నకిలీ భాగస్వామ్య ఒప్పందాలు, తప్పుడు పత్రాలు, నకిలీ వ్యాపార వివరాలు చూపించినట్లు పోలీసులు గుర్తించారు. బీకే నాయుడు అండ్ కో, రాజేశ్వరి ట్రావెల్స్ పేర్లతో సంస్థలు నిర్వహిస్తూ పెట్టుబడిదారులను ఆకర్షించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. మొదట కొందరికి లాభాలు చెల్లించి విశ్వాసం పెంచి, తర్వాత భారీ మొత్తాలు సేకరించి మోసానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.

**కేరళలో పోలీసుల చాకచక్యం**

నిందితుడు రాష్ట్రం విడిచి కేరళలో తలదాచుకున్నట్లు గుర్తించిన పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాల ఆధారంగా కేరళ రాష్ట్రంలోని పాలా ప్రాంతంలో అతడిని అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తీసుకొచ్చి పోలీసు కస్టడీలో విచారించారు.

**35 వాహనాలు.. భారీ ఆస్తులు స్వాధీనం**

దర్యాప్తులో నిందితుడు బాధితుల నుంచి మోసపూరితంగా సేకరించిన డబ్బుతో కొనుగోలు చేసినట్లు భావిస్తున్న భారీ ఆస్తులను పోలీసులు గుర్తించారు. వాటిలో6 బస్సులు ఒక వాటర్ ట్యాంకర్ లారీ 3 ట్రాక్టర్లు 2 వ్యవసాయ పరికరాలు 7 కార్లు 14 ద్విచక్ర వాహనాలు 2 ట్రైలర్లుకలిపి మొత్తం 35 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అంతేకాకుండా భద్రాచలంలోని రాజీవ్‌నగర్ కాలనీలో మూడు అంతస్తుల భవనం, ఒక నివాస ప్లాట్లను కూడా నేరార్జిత ఆస్తులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

**మనీ ట్రైల్‌పై లోతైన దర్యాప్తు**

ఈ కేసులో ఇంకా పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది. బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర ఆస్తుల వివరాలను పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు. మరిన్ని బాధితులను గుర్తించడం, ఇతర నిందితుల పాత్రపై విచారణ జరపడం, డబ్బు ఎక్కడికి మళ్లించారనే అంశంపై మనీ ట్రైల్ను వెలికితీసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

**ప్రజలకు పోలీసుల హెచ్చరిక**

తక్కువ సమయంలో రెట్టింపు లాభాలు, నెలనెలా భారీ ఆదాయం, పెట్టుబడులకు గ్యారంటీ వంటి హామీలతో ఎవరైనా డబ్బులు అడిగితే అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ ఆదినారాయణ సూచించారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థలు, వ్యక్తుల విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించాలని, అనుమానాస్పద పథకాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

**పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు**

భారీ ఆర్థిక మోసం కేసును ఛేదించి ప్రధాన నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు నేరార్జిత ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకున్న లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. బాధితులకు న్యాయం జరిగేలా దర్యాప్తును అన్ని కోణాల్లో కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.



# బయటపడ్డ రేగా భాగోతం...

**యువతిపై లైంగిక వేధింపులకు రేగాపై కేసు..**
**ఉద్యోగం,పెళ్లి పేరుతో మోసం..**
**వీడియోలు తీసి బ్లాక్ మెయిల్**
**రియల్ ఎస్టేట్ పేరుతో డబ్బులు కొట్టేశారని యువతి ఫిర్యాదు**
**కలకలం రేపిన రేగా వ్యవహారం**
**రేగాను అరెస్ట్ చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా**

కొత్తగూడెం, ఆగస్టు 1 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుపై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. ఉద్యోగం ఇప్పిస్తానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ యువతిని లైంగికంగా వేధించారని ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నెల 26న హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటని రాజకీయ మేధావులు మండిపడుతున్నారు.

**బయటపడ్డ రేగా భాగోతం...**

ఫిర్యాదులో బాధితురాలు కీలక ఆరోపణలు చేసిందని సమాచారం. ఉద్యోగ ఇంటర్వ్యూ పేరుతో పిలిపించి మోసం చేశారని,పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి లైంగికంగా వేధించారని తెలిపింది.తనకు తెలియకుండా వీడియోలు రికార్డు చేసి బ్లాక్ మెయిల్ చేశారని,రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారని ఆరోపించింది. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు బీఎన్ఎస్ 69,351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో పినపాక రాజకీయాల్లో కలకలం రేగింది.

**మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అరెస్టు చేయాలని డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో బీజేపీ నాయకులు శనివారం ఆందోళన చేపట్టారు. యువతిపై లైంగిక వేధింపులు, మోసం ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదైన పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న రేగా కాంతారావును వెంటనే అరెస్టు చేయడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ధర్నాతో కొద్దిసేపు రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# 9 న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి.

**గుండాల, ఆగస్టు 1 ప్రభాతవార్త :**

ఈ నెల 9 న మండలంలో నిర్వహించ తలపెట్టిన ప్రపంచ ఆదివాసి దినోత్సవా న్ని జయప్రదం చేయాలని శనివారం అఖిలపక్ష పార్టీలు, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో గుండాలలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో సంఘం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏ ఎస్ పి) జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర మాట్లాడుతూ 9న మండల కేంద్రంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల రక్షణ కోసం 1/70., పిసా చట్టాలు ఉన్నప్పటికీ వీటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఏజెన్సీలో హరితహారం, ఓపెన్ కాస్టుల పేరుతో అనేకమంది ఆదివాసీల భూములను ప్రభుత్వాలు ఎలాంటి పరిహారం లేకుండా గుంజుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 3 ద్వారా అనేకమంది ఆదివాసి, యువతి, యువకులకు ఉద్యోగాలు వచ్చాయని ఈ జీవో నెంబర్ 3ని రద్దు చేయడం ద్వారా ఆదివాసి యువతీ, యువకులు ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో ఎంతో నష్టపోయారని అన్నారు. ప్రత్యేకంగా ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏలలో గిరిజనే తరులు పెత్తనాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల అస్తిత్వం, ఆదివాసి చట్టాలు కాపాడుకోవడం కోసం కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసి ప్రజలు, విద్యార్థి, యువకులు, ఆదివాసి



మేధావులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు గోవింద నరసింహారావు, న్యూ డెమోక్రసీ నాయకులు పర్శిక రవి, గడ్డం లాలయ్య, కాంగ్రెస్ నాయకులు ఈసం పాపారావు, బిఆర్ఎస్ నాయకులు తెల్లం భాస్కర్, మాస్ లైన్ నాయకులు కొమరం శాంతయ్య, తెల్లం రాజు, ఎ ఎస్ పి నాయకులు పునెం రమణబాబు, కల్తీ లక్ష్మణ్, బిజెపి నాయకులు శోలం సతీష్, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏటీ పిఎఫ్) రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ తదితరులుపాల్గొన్నారు.

# రేగాను లక్ష్యంగా చేసుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు



**మహిళలను అడ్డుపెట్టుకుని చెత్త రాజకీయాలు మానుకోండి.**

**రాజకీయ కక్షతో పాల్తూ కేసులు**

**బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రామకృష్ణ.**

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు01:**

మహిళలను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి కోసం చెత్త రాజకీయాలకు పాల్పడటం సరికాదని, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలు రాజకీయ కక్షసాధింపులో భాగమేనని బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ మండిపడ్డారు. ఒక గిరిజన నాయకుడి గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం బాధ్యతాయుతమైన రాజకీయాలకు ఏమాత్రం తగదన్నారు. దర్యాప్తు పూర్తికాకముందే ఎవరినైనా దోషిగా చిత్రీకరించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక అబద్ధపు ప్రచారాలు, అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలతో కొందరు క్షణికమైన ఆనందం పొందవచ్చేమో గానీ, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, నిజానిజాలను గుర్తించే తీర్పు ప్రజల దేనని స్పష్టం చేశారు. రేగా పై బట్టకాల్చి మీడియాలని ప్రయత్నిస్తే కాలేది మీ చేతులేనని, రాజకీయాలు హుందాగా చేయాలని, వ్యక్తిత్వ హననానికి పాల్పడకుండా ప్రజా సమస్యలపై చర్చించండి అంటూ రామకృష్ణ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేసినా ప్రజల్లో తమ నాయకత్వానికి ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గదని, రాజకీయ కక్షతో చేసే ప్రతి ప్రయత్నానికీ ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# వరద బాధితులకు సర్పంచ్ సొంత ఖర్చుతో భోజనాలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 01:**

ప్రకృతి విపత్తు కారణంగా ఎన్నో కుటుంబాలు ఆహారం, తాగునీరు వంటి కనీస అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న ఈ క్లిష్ట సమయంలో నెల్లిపాక సర్పంచ్ ముంద్రు రామకృష్ణ నిజమైన ప్రజాసేవకుడిగా నిలిచారు. గోదావరి వరదల నేపథ్యంలో బాధితులకు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూడకుండా, తన స్వంత డబ్బుతో వరద బాధితులకు పాలు, సాయంత్రం భోజనాలను ఏర్పాటు చేసి, ఆకలితో ఉన్న చిన్నారులు,



వృద్ధులు, మహిళలకు ఆకలి తీర్చి వారి సేవాభావం కనపర్చి బాధిత కుటుంబాలకు ఒక నమ్మకం, ధైర్యం కల్పించారు. పదవి అనేది అధికారానికి మాత్రమే కాదు, ప్రజల కష్టాల్లో వారికి తోడుగా నిలవడానికి అని ఆయన తన సేవల ద్వారా నిరూపించారు. ఇలాంటి మానవతా సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, ఆపదలో ప్రజల పక్కన నిలిచే నాయకుల వల్లే సమాజంలో విశ్వాసం పెరుగుతుందని, వరదలో కొట్టుకుపోయేది ఇళ్లు మాత్రమే కాదు, వారి ఆశలు కూడా అని, అలాంటి సమయంలో ఆహారం అందించి ఆశను నిలబెట్టే చేతులే నిజమైన దేవుళ్లని ముంద్రు రామకృష్ణ సేవా తత్వానికి బాధిత కుటుంబాలు, గ్రామ పంచాయతీ ప్రజలు అభినందనలు తెలిపారు.

# అసత్య ఆరోపణలతో రేగా ప్రతిష్ట తగ్గించలేరు.

**అశ్వాపురం,ప్రభాతవార్త ఆగస్టు 01:**

పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, మాజీ ఎంపిటిసి కందుల దుర్గ భవాని దంపతులు తీవ్రంగా ఖండించారు. శనివారం అశ్వాపురం లో వారు మీడియా తో మాట్లాడుతూ పినపాక ఏజెన్సీ ని అభివృద్ధి పథం లోకి తీసుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ను రాజకీయంగా ఎదుర్కొలేక ప్రభుత్వం కావాలని కుట్ర పన్ని లైంగిక వేధింపుల అక్రమ కేసు పెట్టారని వారు అన్నారు. ఒక పక్క బాధితురాలు తనకేమి తెలియదని, తన పేరును



ఎలా వాడుకున్నారో అర్థం కావడం లేదని మీడియా ముందు చెప్తున్నారని, దానిని బట్టే ఇది కావాలని చేసిన కుట్ర కేసు అని అన్నారు. అక్రమ కేసులకు రేగా కాంతారావు బయపడరని, సమర్ధ వంతంగా ఎదుర్కొంటారని ధీమా వ్యక్తం చేసారు. అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం, గుండాల, భూర్గంపాడు మండలలో ఆయన వేసిన రోడ్లు, పాఠశాల ల బిల్డింగ్ లు, అంగన్వాడీ బిల్డింగ్ లు, ఎన్నో గిరిజన, గిరిజనేతర గ్రామాల వాగులపై నిర్మించిన బ్రిడ్జి లు, నవోదయ పాఠశాల ఏర్పాటు, ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి లిస్ట్ చాలా ఉందని, అందుకే ఆయన ప్రజల మనిషి అయ్యారన్నారు. ప్రజల గుండెల్లో నిలిచిన రేగా కాంతారావు ను ప్రజలకు దూరం చేయాలన్న దుర్బుద్ది తో ఇటువంటి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. వారిపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, కడిగిన ముత్యం లా రేగా బయటకు వస్తారన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :**

విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన కామేప ల్లి మండలం మద్దులపల్లి గ్రా మంలో శనివారం చోటు చే సుకుంది. అందుకు సంబంధించిన వివరములు బాధి త రైతు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా



ఉన్నాయి. జాలే శ్రీను గేదె మేతకు వెళ్ళగా మోర్య నరేష్ ఇంటి సమీపంలో సింగిల్ పేజ్ ట్రాన్స్ఫర్మర్ వద్ద ఎర్త్ వైర్ తగిలి మృతి చెంది. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకో వాలని, రైతులు, కోరారు.

# నేరాలు-దారుణాలు



## విద్యుత్ షాక్ తో మహిళ రైతు మృతి

**కారేపల్లి ఆగస్టు 1 ప్రభాతవార్త**



సింగరేణి మండల పరిధిలోని విశ్వనాధపల్లి గ్రామంలో వడ్డే ఉమా (45)అనే మహిళ రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వడ్డె ఉమా, ఆమె భర్త వడ్డే రమేష్ శనివారం ఉదయం తమ వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లారు. అయితే చేనుకు మందు కొట్టే క్రమంలో పూర్తయిన తర్వాత, భర్త రమేష్ భోజనానికి ఇంటికి వచ్చాడు. ఉమాకు భోజనం తీసుకొని తిరిగి రమేష్ చేను వద్దకు వచ్చాడు. అప్పటికే ఉమ కు విద్యుత్ షాక్ తగిలి బావిలో పడి మృతి చెందింది. అయితే భోజనం తీసుకుని వచ్చిన రమేష్ తన భార్య ఉమా ఎక్కడ కనిపించకపోవడంతో భార్య కోసం వెతుకులాడాడు. తరువాత తన వ్యవసాయ భాయ్ వద్దకు రాగా, ఉమా బావిలో పడి శవంగా పడి ఉంది. రమేషు ఇంటికి వచ్చే క్రమంలో విద్యుత్ మోటారు నడుస్తుండగా, తన భార్యకు బావిలో నీళ్ల అయిపోయిన తర్వాత మోటర్ బందు చేయమని చెప్పి వెళ్లాడు. అయితే మోటారు బంద్ చేసే క్రమంలో ఉమాకు విద్యుత్ తగిలి మృతి చెందిన అనంతరం బావిలో పడింది. ఇది గమనించిన రమేషు రోదిస్తూ పరిసర ప్రాంత వారితోపాటు బంధువులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. మృతురాలు ఉమాకు భర్త రమేష్ తోపాటు ఇద్దరు కుమార్తెలు వెన్నెల , నిహారిక ఉన్నారు. ఈ విషయమై కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందుకు తరలించారు. ఉమా మృతితో విశ్వనాథపల్లి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అల్ముకున్నాయి.

## తల్లిపాలే బిడ్డకు అమృతం

**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



తల్లిపాలే బిడ్డకు అమృతం అని ఐసిడిఎస్ కామేపల్లి సెక్టర్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం కామేపల్లి హరిజనవాడ, గోపాలపురం లో తల్లిపాల ప్రాధాన్యతను చాటుతూ ర్యాలీ నిర్వహించారు. అ నంతరం అంగన్వాడీ కేంద్రా లలో నిర్వహించిన సమావే శంలో తల్లులు, గర్భిణీలను ఉద్దేశించి ఆమె ప్రసంగించా రు. తల్లిపాలే శిశువుకు తొలి టీకా అన్నారు. పిల్లల సం పూర్ణ ఆరోగ్యానికి బంగారు బాట అని స్పష్టం చేశారు. తొలి ఆరు నెలలు పాటు బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల లోని కిచెన్ గార్డెన్ పరిశీలిం చి సంతృప్తిని వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై. జ్ఞానమ్మ, ఆశా కార్యకర్తలు చిప్పలప ల్లి నాగలక్ష్మి, కొర్ర నీల తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలలో పర్యటించిన బైరెడ్డి

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు01:**

మండలంలోని ముంపుకు గురైన ప్రాంతంలోని అమ్మగారిపల్లి ఆనందపురం గ్రామాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పర్యటించి స్థానిక గ్రామాల్లో రైతులను కలసి వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ముంపు పొలాలని నేరుగా వెళ్లి సందర్శించారు. లోతట్టు ప్రాంతాలలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు హెచ్చరికలు జారి చెయ్యకపోవడం పట్ల ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, జాటోతు వెంకన్న, పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొడియం బాలరాజు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య,, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంపల్ల సిద్ధారెడ్డి, మండల అధ్యక్షులు ఉమా సుధాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు, జంగిలి వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మండల అధ్యక్షులు బీరక సాయి శ్రీను, ఆసా శ్రీనివాసరావు, ముత్యాల వంశి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలం వద్ద గోదావరికి మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది

-56 అడుగులకు చేరిన నీటిమట్టం..

-క్షేత్రస్థాయిలో వరద పరిస్థితులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

-లోతట్టు ప్రాంతాల ప్రజలు తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు వెళ్లాలి

-అధికారులకు అప్రమత్తత ఆదేశాలు



భద్రాచలం,ఆగస్టు 1( ప్రభాతవార్త):



భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో శనివారం ఉదయం 10 గంటలకు నీటిమట్టం 56 అడుగులకు చేరుకుని మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరిలో 15,90,778 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలం గోదావరి స్నాన ఘట్టు కరకట్ట ప్రాంతం, భద్రాచలం-కూనవరం ప్రధాన రహదారి వెంట వరద పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం,నీటిమట్టం పెరుగుతున్న పరిస్థితి,ప్రభావిత గ్రామాల పరిస్థితి, సహాయక చర్యల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నందున జిల్లా యంత్రాంగం ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాల ప్రజలను టామ్‌టామ్, మైకింగ్ ద్వారా నిరంతరం అప్రమత్తం చేయాలని, గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ఆలస్యం చేయకుండా సురక్షి త పునరావాస కేంద్రాలకు తరలించాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.పునరావాస కేంద్రాల్లో తాగునీరు, నాణ్యమైన భోజనం, పారిశుద్ధ్య వసతులు,విద్యుత్, వైద్య సేవలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో వైద్య బృందాలు,తాగునీటి సరఫరా, విద్యుత్,పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అనంతరం భద్రాచలం-కూనవరం ప్రధాన రహదారి వెంట వరద ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్, వరదనీరు చేరిన ప్రాంతాల్లో వెంటనే బ్యారికేడ్లు ఏర్పాటుచేసి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు బ్యారికేడ్లను దాటి వెళ్లకుండా పోలీసు శాఖ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు పోలీసు బలగాలను మోహరించాలని సూచించారు.గోదావరి నదిలో స్నానాలు చేయడం,ఈత కొట్టడం,వరద నీటిలోకి వెళ్లడం, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు తీసుకోవడం,వంతెనలు,కరకట్టలు,వరద ప్రవాహం ఉన్న ప్రాంతాలకు వెళ్లడం వంటి చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. వరద నీటిలో చేపలు పట్టేందుకు లేదా పడవల ద్వారా ప్రయాణించేందుకు ఎవరూ ప్రయత్నించరాదని స్పష్టం చేశారు.వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా 24 గంటల ఫ్లడ్ కంట్రోల్ రూమ్ (08744241950) లేదా వాట్సాప్ నంబర్ 9392919743ను సంప్రదించాలని సూచించారు. విద్యుత్ తీగలు నీటిలో పడిన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులను వరద నీటి సమీపానికి వెళ్లనివ్వవద్దని, పశువులను కూడా సురక్షి త ప్రాంతాలకు తరలించాలని కోరారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలు అవసరమైన మందులు, తాగునీరు, ముఖ్యమైన పత్రాలు, ఇతర అవసరమైన వస్తువులను వెంట తీసుకుని పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షి స్తూ సహాయక చర్యలను విస్తృత స్థాయిలో కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు సహకరించి అధికారుల సూచనలను పాటిస్తే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించవచ్చని పేర్కొన్నారు



## ముంపు ప్రాంతాలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుమ్ముగూడెం,ఆగస్టు 1 ప్రభాతవార్త:



గోదావరి వరద ముంపు గ్రామాలను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లంక శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు అన్నే సత్యనారాయణమూర్తి, పలువురు నాయకులు మండలంలో ముంపునకు గురైన పర్ణశాల, సున్నంబట్టి, దుమ్ముగూడెం, సీతారాంపురం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అక్కడ ప్రజలతో మాట్లాడి వరద పరిస్థితిని తెలుసుకున్నారు. వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నటరాజస్వామి, సందీప్ రెడ్డి, కెల్లా శేఖర్ సర్పంచ్ పోడియం సుబ్బారావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పాలు అమృతం.. నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

-గౌతమీపురం అంగన్వాడీ కేంద్రంలో అవగాహన ర్యాలీ

బూర్గంపహాడ్,ఆగస్టు 1 ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గౌతమీపురం అంగన్వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించి గ్రామంలో ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రచారం నిర్వహించారు.సూపర్వైజర్ సక్కుబాయి మాట్లాడుతూ.. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు. శిశువు శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు అత్యంత అవసరమని, జననం నుంచి తొలి ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని తెలిపారు.తల్లిపాల ద్వారా శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి సమృద్ధిగా లభిస్తాయని పేర్కొన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల అవసరం, శిశువు ఎంతకాలం తల్లిపాలు ఇవ్వాలి,తల్లిపాలు పుష్కలంగా రావడానికి తీసుకోవాల్సిన ఆహారం తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "తొలిముద్ద" కార్యక్రమాన్ని ప్రారంభించారు. సూపర్వైజర్ సక్కుబాయి, ఏఎన్ఎం రమణ, ఆశా వర్కర్ నాగేశ్వరి, జీవి రమణ, పి.లలిత, డి.వి.రమణ, అంగన్వాడీ టీచర్లు, ఆయా పి.రాణి పాల్గొన్నారు.




# వరద బాధితులను వెంటనే ఆదుకోవాలి

-సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

-అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని గౌని నాగేశ్వరరావు డిమాండ్

సారపాక, ఆగస్టు 1( ప్రభాతవార్త):



గోదావరి వరదలతో ముంపునకు గురైన సారపాక పరిసర ప్రాంతాల ప్రజలను తక్షణమే ఆదుకోవాలని, నిర్వాసితులకు అన్ని రకాల కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గోదావరి నీటిమట్టం 56 అడుగులు దాటడంతో సారపాకలోని భాస్కర్‌నగర్, ఎస్టీకాలనీ, చంద్రపుల్లారెడ్డినగర్, డంప్ యార్డు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని, పలువురు ఇళ్లలోకి వరద నీరు చేరడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన తెలిపారు. మరిన్ని ప్రాంతాలు కూడా ముంపు బారిన పడే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని కోరారు.ప్రతి ఏడాది గోదావరి వరదలతో ఈ ప్రాంత ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవించాల్సిన పరిస్థితి నెలకొంటోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో భారీ వరదల అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కరకట్ట నిర్మాణం, మెట్ట ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు.సారపాకలోని చంద్ర పుల్లారెడ్డి నగర్, సుందరయ్యనగర్, పాత సారపాక, బసవప్ప క్యాంపు, భాస్కర్‌నగర్ ఎస్టీ కాలనీతో పాటు అశ్వాపురం, మణుగూరు, చర్ల, దుమ్ముగూడెం తదితర గోదావరి పరివాహక ప్రాంతాల్లోనూ ఇదే సమస్య పునరావృతమవుతోందని పేర్కొన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కరకట్ట నిర్మాణమేనని అన్నారు.చంద్ర పుల్లారెడ్డినగర్‌లో ఇప్పటికే పలువురు ఇళ్లలోకి వర్షపు నీరు చేరి నష్టం వాటిల్లిందని, బాధిత కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. సమీపంలోని బీపీఎల్ కంపెనీ కూడా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.మానవత్వం చాటుకున్న గ్రామ సర్పంచ్ వరద ముప్పు తీవ్రతను ముందుగానే గుర్తించిన గ్రామ సర్పంచ్ భాస్కర్ నగర్ ఎస్టీ కాలనీ, చంద్ర పుల్లారెడ్డి నగర్ ప్రాంతాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భోజనం, తాత్కాలిక వసతి తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలియజేస్తూ, ప్రజలు ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు, వరద బాధితులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎం (పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ గా అజయ్ కుమార్

కొత్తగూడెం, ఆగస్టు 1 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ !! సెక్యూరిటీగా కే. అజయ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేట్ పర్సనల్ విభాగంలోని ఐఆర్ వింగ్‌లో ఏజీఎంగా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై ఈ పదవికి నియమితులయ్యారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఎం (పర్సనల్) ఐఆర్ !! పీఎం జి.వి. కిరణ్ కుమార్, జీఎం (పర్సనల్) ఈఈ !! ఆర్‌సీ ఏజీఎస్ఎం మురళీధర రావు, డీజీఎంలు బి. శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.డి. జాకీర్ హుస్సైన్‌తో పాటు పర్సనల్, సెక్యూరిటీ విభాగాల అధికారులు, సిబ్బంది, సీఎంఓఏఐ ప్రతినిధులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు అజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా వెంకటరమణ

రుద్రంపూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం గా వెంకట రమణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, నూతన జనరల్ మేనేజర్‌కు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీహెచ్ వెంకట రమణ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధన, కార్మికుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సమష్టి కృషితో కొత్తగూడెం ఏరియాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఏరియాలోని గనులు, అనుబంధ విభాగాల్లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్ఠంగా అమలు చేయడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఉత్పాదకత పెంపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పరస్పర సహకారం, సమన్వయంతో పనిచేసి సంస్థ ప్రగతికి తమవంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్వో టు జీఎం ఎం. గోవిందరావు, ఏజీఎం (ఫైనాన్స్) బిబత్స, ఏజీఎం (సివిల్) శ్రీ సి.హెచ్. రామకృష్ణ, డీజీఎం (ఐఈడీ) యోహాన్, ఏరియా ఇంజనీర్ - వి. రామకృష్ణ, సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, (సీఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్, పర్సనల్ మేనేజర్ తిరుపతి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తౌర్యా, కె. రాజారాం గారు, వీకేసీమ్ మేనేజర్ మురళి, డీజీఎం స్టోర్స్ మైనేని శ్రీనివాస్, ఇతర విభాగ అధికారులు, ఉద్యోగులు, పాల్గొని నూతన జనరల్ మేనేజర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీగా జి.రాజేంద్ర ప్రసాద్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్మెంట్ లోని పిఎంవింగ్ నందు ఏజిఎం(పర్సనల్) గా పనిచేస్తూ పదోన్నతి పై సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ, సెక్రటరీ గా నియామకమైన జి.రాజేంద్ర ప్రసాద్ శనివారం నాడు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయములో సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ, సెక్రటరీ గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ అధికారులు, సిబ్బంధి, సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ, సెక్రటరీ జి.రాజేంద్ర ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాల అత్యవసర పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**24బై7 కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలకు తక్షణ సేవలు :**

**జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 1 ప్రభాతవార్త:



వర్షాకాల పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. వర్షాల కారణంగా తలెత్తే అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి కార్యాలయంలో జీ-19 గదిలో 24!!7 జిల్లా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 3, సోమవారం నుంచి వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులను మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుంచి రాత్రి 9.00 గంటల వరకు, రాత్రి 9.00 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 7.00 గంటల వరకు మూడు షిఫ్టుల్లో కంట్రోల్ రూమ్ నిరంతరాయంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రజల నుంచి కంట్రోల్ రూమ్‌కు అందే ఫిర్యాదులు, సమాచారం, వర్షాల కారణంగా తలెత్తే అత్యవసర పరిస్థితులను వెంటనే నమోదు చేసి సంబంధిత శాఖలకు సమాచారం అందిస్తూ తక్షణ చర్యలు చేపట్టేలా సమన్వయం చేయాలని విధుల్లో ఉన్న సిబ్బందిని ఆదేశించారు. అందిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, దానిపై తీసుకున్న చర్యల వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో వర్షాల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా రహదారులు దెబ్బతినడం, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండడం, వాగులు, వంకలు పొంగిపొర్లడం వంటి పరిస్థితులు తలెత్తిన వెంటనే సంబంధిత శాఖలు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాల కారణంగా అత్యవసర పరిస్థితులు లేదా ఇతర సమస్యలు ఎదురైనప్పుడు ప్రజలు జిల్లా కంట్రోల్ రూమ్ 08744241950 నంబర్‌కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు. ప్రజల నుంచి అందే ప్రతి సమాచారంపై వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం అన్ని వేళలా సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

## పుల్లుడు తండా, బోజ్యా తండాల్లో....ఫారం పాండ్స్ నిర్మాణంపై రైతులకు అవగాహన

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 1:



ఫారం పాండ్స్ నిర్మాణం ద్వారా వర్షాధార వ్యవసాయం చేసే రైతులకు మంచి మద్దతు లభిస్తుందని అధికారులు తెలిపారు. ఫారం పాండ్స్ నిర్మాణాలపై మండల పరిధిలోని పుల్లుడు తండా, బోజ్యా తండాల్లో ఎంపీడీవో తాళ్లూరి రవి, మండల వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్, ఏఈఓ విజయభాను శనివారం రైతులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వర్షపు నీటిని సేకరించి భద్రపరచడం ద్వారా పంటలకు అవసరమైన సమయంలో నీరు అందించవచ్చని వివరించారు. ఫారం పాండ్స్ నిర్మాణం ద్వారా వర్షాధార వ్యవసాయం చేసే రైతులకు మంచి మద్దతు లభిస్తుందని అధికారులు తెలిపారు. నీటి కొరత ఉన్న కాలాల్లో కూడా పంటలను కాపాడుకోవడానికి ఇవి సహాయపడతాయని చెప్పారు. అదేవిధంగా, పాండ్స్ ద్వారా భూగర్భ జలాల నిల్వ కూడా పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాండ్స్ తవ్వకం, పరిమాణం, ప్లాస్టిక్ లైనింగ్, నిర్వహణ విధానాలపై రైతులకు సూచనలు అందించారు. ప్రభుత్వ సబ్సిడీ పథకాల ద్వారా తక్కువ ఖర్చుతో ఫారం పాండ్స్ నిర్మించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

**ఎల్ హెచ్ పి ఎస్ వైరా ఇంచార్జ్ లకావత్ నాగేశ్వరరావు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 1:



ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా ఈనెల 9న కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించనున్న వేడుకలను జయప్రదం చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి, ఎల్ హెచ్ పి ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ లకావత్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో శనివారం నాయకులు ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులు, ఆదివాసులు అందరూ అధిక సంఖ్యలో హాజరై వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. గిరిజన హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగడంతో పాటు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం చేయాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాదావత్ నాగరాజు, చరణ్, సాయి, పవన్, నాగరాజు, భాను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ గురించి అపోహలు వద్దు

**సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగస్టు 1:



యూరియా ఆన్‌లైన్ బుకింగ్ యాప్ విషయంలో రైతులు ఎలాంటి అపోహ చెందవద్దని జూలూరుపాడు సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు కోరారు. సొసైటీ కార్యాలయంలో శనివారం మండల వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్ తో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా బుకింగ్ యాప్ ఒకే విధానంలో పనిచేస్తుందని, పూర్తి పారదర్శకంగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం మనకు రావలసిన పరిమాణం కంటే తక్కువ మొత్తంలో యూరియా సరఫరా కావడంతో తాత్కాలికంగా కొంత ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధిక మొత్తంలో యూరియా కేటాయించాలని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే అదనపు యూరియా అందుబాటులోకి వస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఆన్‌లైన్ బుకింగ్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని తెలిపారు. రైతులు అధికారిక సమాచారాన్ని నమ్మాలని, వదంతులను విశ్వసించవద్దని కోరారు. యూరియా యాప్ లో బుక్ చేసుకున్న రైతులకు ప్రాధాన్యత క్రమంలో పంపిణీ చేపడతామని తెలిపారు. సమావేశంలో సొసైటీ సీఈఓ నరసింహారావు, సిబ్బంది ఉన్నారు.

## హామీలు నెరవేర్చండి

**నూతన జీఎం ను కలిసిన నిర్వాసితులు**

రుద్రంపూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:

సింగరేణి వీకేసీమ్ మరియు వీకేసీమ్ రైల్వే లైన్ ఆర్ సి హెచ్ పి ప్రాజెక్ట్స్ ద్వారా ప్రభావిత ప్రాంతంగా, భూ నిర్వాసితులుగా, 5ఇంక్లైన్, మాయాబజార్ గ్రామాన్ని తొలగించి 7 నెలలు కావస్తుందని, సింగరేణి అధికారులు మాకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలనీ హైట్ శివ కోరారు. సి ఎస్ ఆర్ నిధులు, మెడికల్ వీ టి సి, డిఎల్ఆర్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఈ రెండు అంశాల్లో సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేయడం జరిగినది, కానీ మెడికల్ విటిసిలు, డిఎల్ఆర్ ఉద్యోగ అవకాశాలు ఇప్పటివరకు సింగరేణి అధికారులు నోరు మెదపడం లేదని, తమకు న్యాయం చేయాలనీ కోరారు.

# శాంతిస్తున్న గోదావరి

**-పర్ణశాల దుమ్ముగూడెం వద్ద తగ్గుముఖం పడుతున్న గోదావరి నీటిమట్టం**

**-వరద తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకుంటున్న నదీ పరివాహక ప్రాంత ప్రజలు**



**దుమ్ముగూడెం,ఆగస్టు 1 (ప్రభాతవార్త):**



గోదావరి నదిలో వరద తగ్గుముఖం పట్టడంతో నది పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత రెండు రోజులుగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి నీటిమట్టం శనివారం మధ్యాహ్నం నుండి క్రమేపి తగ్గుముఖం పట్టింది. దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల, సున్నంబట్టి, తూరుబాక, గంగోలు, బుర్రవేముల తదితర గ్రామాల చుట్టూ గోదావరి వరద నీరు చేరింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వరద ఉధృతికి భయాందోళన చెందారు. ఇది ఇలా ఉండగా మండల పరిధిలోని గంగోలు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఉంటున్న ప్రజలను సున్నంబట్టి గ్రామంలో ఉన్న ప్రజలను దుమ్ముగూడెం మండల అధికారులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రానికి తరలించారు. శనివారం ఉదయం దుమ్ముగూడెం హెడ్ లాక్స్ వద్ద 30.2 అడుగులకు చేరిన వరద నీరు సాయంత్రానికి 26 అడుగులకు తగ్గింది. వరద తగ్గుముఖం పట్టడంతో ప్రజలతోపాటు అధికారులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. గత రెండు రోజులుగా గోదావరి ఉధృతి వల్ల భద్రాచలం, చర్ల ప్రధాన రహదారి దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల వద్ద ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో భద్రాచలం,చర్లకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు, సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు.

**-వరద పరిస్థితిని పర్యవేక్షి ంచిన అధికారులు:** గోదావరి వరద పరిస్థితిని దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్‌రామ్,ఎంపీఓ వీరారెడ్డి, సిఐ వెంకటప్పయ్యలు శనివారం పలు గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షి ంచారు. సున్నం బట్టి గ్రామానికి చుట్టూ వరద నీరు చేరడంతో నాటు పడవలో వెళ్లి సున్నం బట్టి గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షి ంచారు. సున్నం బట్టి గ్రామానికి చెందిన ప్రజలను సురక్షి త ప్రాంతానికి తరలించారు. అలాగే పర్ణశాల, గంగోలు, తూర్బాక తదితర గ్రామాలు పర్యటించి అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే మండలంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**-నీట మునిగిన వరి పంట:** అసలే వర్షాలు లేక వరి నాట్లు ఆలస్యంగా ప్రారంభించిన రైతాంగానికి మరో ఎదురు దెబ్బ తగిలింది. గత కొన్ని రోజులుగా దుమ్ముగూడెం మండలంలో వర్షాలు పడుతుండడంతో రైతాంగం వరి నాట్లు మొదలుపెట్టారు. అనుకోని విధంగా గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో పంట పొలాలు నీట మునిగాయి. దీంతో నాటిన వరి కుళ్ళిపోయింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన



రైతాంగానికి గోదావరి వరద రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. దీంతో రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉంది. మండల పరిధిలోని కాశీనగరం, సున్నం బట్టి ,బైరాగులపాడు తదితర గ్రామాల్లో పంట పొలాల్లో వరద నీరు చేరింది రైతాంగానికి తీవ్రమైన నష్టాన్ని కలిగించింది.

# వరదలు సాధారణ స్థితికి వచ్చేవరకు పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకోవాలి

**-పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన భోజనంతో పాటు పారిశుధ్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**-భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రొణాల్ శ్రేష్ట**

**దుమ్ముగూడెం, ఆగస్టు 1 (ప్రభాతవార్త):**

గోదావరి వరద తాకిడికి గురి అయిన ముంపు గ్రామాల కుటుంబాల ప్రజలకు పునరావాస కేంద్రాలలో నాణ్యమైన





ఆహారంతోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అధికారులకు సూచించారు. శనివారం దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో ముంపుకు గురైన డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రగళ్లపల్లి వరద బాధితులను గంగోలులోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. పునరావాస కేంద్రాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి వరద బాధితులకు అందుతున్న సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పునరావాస కేంద్రంలో ఉంటున్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ఆరోగ్య క్యాంపులు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు నరాచించారు. సురక్షి త మంచినీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. వరద పూర్తిగా తగ్గి సాధారణ పరిస్థితి ఏర్పడే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలకు తెలిపారు. అనంతరం పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న వరద బాధితులతో ఆయన మాట్లాడుతూ వరదలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి వచ్చేవరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని ఆరోగ్యపరంగా భోజనం విషయంలో శానిటేషన్ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. వరదల సమయంలో పిల్లల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పునరావాస కేంద్రంలో ఉండే ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసి వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాలని అలాగే ఎవరైనా గర్భిణీ స్త్రీలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న పీహెచ్సీ కి తరలించి డెలివరీ అయ్యే వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీఓ వీరారెడ్డి, ఆర్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం ఎంఈఓగా బెక్కంటి

**భద్రాచలం అర్బన్, ఆగస్టు 1(ప్రభాతవార్త):**



భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో)గా ఎస్ఎన్ఎం జడ్పీహెచ్ఎస్ నర్సాపురం ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియామకంపై పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కారంపూడి దశం బాబు, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు డి. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి. మల్లికార్జునరావు, జిల్లా అధ్యక్షుడు పి. నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్‌రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు బి. భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతల్లో బెక్కంటి శ్రీనివాసరావు విజయవంతంగా పనిచేసి ప్రభుత్వ విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయులు-విద్యార్థుల సంక్షేమానికి విశేష సేవలు అందించాలని వారు ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# వరద ముంపు గ్రామాల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటన

**బూర్గంపహాడ్/సారపాక, ఆగస్టు 1 (ప్రభాతవార్త):**



గోదావరి వరదలు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలంలోని బూర్గంపహాడ్, సారపాక గ్రామాల్లో వరద ముంపు ప్రాంతాలను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వరదల కారణంగా ఇళ్లలోకి నీరుచేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరద ప్రభావిత ప్రజలను తక్షణమే సురక్షి త పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి భోజనం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పారిశుద్ధం తదితర మోలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సి న సహాయాన్ని వేగంగా అందించి, అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. అనంతరం సారపాక గ్రామంలోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షి ంచారు. అలాగే గోదావరి నదిపై ఉన్న వంతెనపై నుంచి వరద ప్రవాహాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ శ్రీనగర్‌లో మెహందీ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 1 (ప్రభాత వార్త):**

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్‌లో ఆషాఢమాసం సందర్భంగా మెహందీ వేడుకలు అయిన హెన్నాజోల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ ఆషాఢమాసంలో తెలుగువారందరూ ఎంతో ఇష్టంగా గోరింటాకు పెట్టుకుంటూ కుటుంబ సభ్యులందరితో ఆనందాన్ని పంచుకుంటారు. మెహందీ తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయల్లో ఒక భాగంగా ఉన్నదంటూ అలాంటి మెహందీని విభిన్న ఆకృతులలో కళాత్మకంగా పెట్టుకొని




రంగురంగుల దుస్తులలో వచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరిని అభినందించారు. స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంస్కృతి, సాంప్రదాయాలకు వారధిగా ఉంటుందని తెలియజేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉన్నతమైన విలువలను భోదిస్తున్నామంటూ నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ నిలుస్తుందని తెలియజేస్తూ మెహందీ యొక్క ప్రత్యేకతను వివరించి ఉత్సాహపరిచారు. ఈ వేడుకలలో విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## పాపటపల్లిలో మత్స్యకారుల సహకార సంఘం ఏకగ్రీవం ఎన్నిక

**రఘునాథపాలెం, ఆగస్టు 1 (ప్రభాతవార్త):**



ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ కమిటీని ఎలక్షన్ కమిషన్ ఎన్నికల అధికారి కపర్తి కిషోర్, అసిస్టెంట్ రిజిస్టర్ ఆధ్వర్యంలో ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది. ఈ ఎన్నికల్లో పిట్టల కొండయ్య అధ్యక్షుడిగా, దంతాల మల్లయ్య ఉపాధ్యక్షుడిగా, పోయిల బోయిన వెంకట్రామయ్య, కార్యదర్శిగా మరో 6 మందితో పాటు డైరెక్టర్లు ఆవుల మదన్ మోహన్, గోగల సర్వయ్య, జోల అప్పారావు, తోట నారాయణ, పోతనబోయిన జగ్గయ్య, రేగూరి ఉపేందర్, ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పిట్టల కొండయ్య మాట్లాడుతూ.. సభ్యుల సంక్షేమం, మత్స్యకారుల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషిచేస్తానని, సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.

## నీట్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులకు ర్యాంకులు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 1 ప్రభాత వార్త:**

నీట్ 2026 రాష్ట్రస్థాయి ఓపెన్ క్యాటగిరి ర్యాంకులలో కృష్ణవేణి విద్యార్థి ఎస్. గిరీశ్వర రెడ్డి 100 ర్యాంకు సాధించారని కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వరావు , యార్లగడ్డ వెంకటేశ్వరావు తెలిపారు. తమ విద్యార్థులు ఓపెన్ క్యాటగిరిలో జేఎల్‌ఎస్ మైత్రేయి 683, మహమ్మద్ సామియా సమర్3661, జె. వినీత5187, ఎస్. కరుణ శ్రీ5366, జి. ప్రహర్ష5459, బి. జ్యోత్స్న6359, కె. రేణుక6684, కె. అఖిల్ సాయి8065, ముబీన్ జాకీ8268, అక్షర8486, బి. ప్రవళిక9634 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ ఏలూరి వంశీకృష్ణ, ఏవో నిరంజన్ కుమార్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## నీట్ యు.జి ఫలితాలలో హార్వెస్ట్ కు ఉన్నతశ్రేణి ర్యాంకులు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 1, ప్రభాత వార్త:**



దేశవ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలలలో వైద్య విద్యను అభ్యసించడానికి ఎన్. టి. ఏ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రవేశ పరీక్ష ఖనీట్ఖ (యు.జి) ర్యాంకుల ఆధారంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వ (కాళోజీ నారాయణ రావు) యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ప్రకటించిన రాష్ట్రస్థాయి ఫలితాలలో హార్వెస్ట్ విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి తెలిపారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థులు నీట్ పరీక్ష లకు 46మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరవగా శనివారం ప్రకటించిన రాష్ట్రస్థాయి ఫలితాలలో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు. తమ విద్యార్థులలో భాణోతు పార్థవి 195వ ర్యాంకు సాధించడమేకాకుండా రాష్ట్రస్థాయి ఎస్.టి బాలికల విభాగంలో 1వ ర్యాంకు, ఎస్.టి బాల బాలికల విభాగంలో 6వ ర్యాంకు సాధించడం గర్వకారణం అన్నారు. అదేవిధంగా పి. యామిని 1778వ ర్యాంకు, బాణోతు లక్షి త 2212వ ర్యాంకు, ఎం. రాహూల్ 3878వ ర్యాంకు, జె. పూజిత 4246వ ర్యాంకు, కె. హర్షిత 6397వ ర్యాంకు, ఈ. ఉదయ్ కిరణ్ 6665వ ర్యాంకు, ఎ. అన్విత్రా రెడ్డి 6960వ ర్యాంకు, సిమ్రాన్ కౌనైన్ 7907వ ర్యాంకులు సాధించడం జరిగిందని వారు వివరించారు. శనివారం తమ కళాశాల ఆవరణలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు.

## సర్వజ్ఞలో మెహందీ ఉత్సవ్

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 1, ప్రభాత వార్త:**

ఖమ్మం విడీఓస్ కాలనీ లోని సర్వజ్ఞ పాఠశాలలో శనివారం చిన్నారుల కోసం మెహందీ ఉత్సవాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్‌లో బాలికలు ఒకరి చేతికి ఒకరు అందమైన మెహందీ డిజైన్‌లను వేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, పాఠశాల కరెస్పాండెంట్ నీలిమ మాట్లాడుతూ.. "విద్యార్థులలో కేవలం విద్యాపరమైన నైపుణ్యాలను మాత్రమే కాకుండా, వారిలో దాగి ఉన్న కళాత్మక ప్రతిభను వెలికి తీయడం మా లక్ష్యం. మెహందీ ఉత్సవాలు వంటి కార్యక్రమాలు పిల్లలలో సృజనాత్మకతను, సాంస్కృతిక అవగాహనను పెంపొందిస్తాయి అన్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ నెల 6న జాబ్ మేళా

**-ప్రిన్సిపాల్ సక్రు**

**-ఆగస్టు 6న ప్రభుత్వ ఐటీఐఏటీసీ, టేకులపల్లిలో నిర్వహణ**

**ఖమ్మం గాంధీచౌక్, ఆగస్టు 1 (ప్రభాతవార్త):**

ప్రభుత్వ ఐటీఐ/అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), టేకులపల్లి, ఖమ్మం ఆధ్వర్యంలో ఐటీఐ, ఏటీసీ విద్యార్థుల కోసం 100 శాతం అప్రెంటిస్‌షిప్ అండ్ ప్లేస్‌మెంట్ జాబ్ మేళాను ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ, టేకులపల్లి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ ప్రిన్సిపాల్ జి. సక్రు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్‌తో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఐటీఐ, ఏటీసీలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం అప్రెంటిస్‌షిప్ అడ్వైజర్ జి. రవి (టి.ఓ.)ఖమ్మంను 9989637594 నంబర్‌లో సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## పువ్వాడనగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి

**రఘునాథపాలెం, ఆగస్టు 1 (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో పువ్వాడనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరావు కృషి వలన పువ్వాడ నగర్ గ్రామానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి అని గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ తెలిపారు. గ్రామానికి నూతనంగా మంజూరు అయినా 21 ఇండ్లకు సంబంధించిన ధ్రువ పత్రాలను సర్పంచ్ షేక్ సిద్దిక్, కార్యదర్శి మహేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ సిద్దిక్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని గుడిసె లేని పువ్వాడనగర్‌ను నిర్మించడమే మా ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆదురి రాణి, వార్డ్ సభ్యులు సూరబోయిన రజిత, మద్దిరాల శ్రీదేవి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వేపకుంట్లలో గ్రామసభ

**-గ్రామసభ ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ రమాదేవి రాజా**

**రఘునాథపాలెం, ఆగస్టు 1, (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని వేపకుంట్ల గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ రమాదేవి రాజా గ్రామసభ నిర్వహించడం జరిగింది. అలాగే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడి కేంద్రానికి గ్రామ సర్పంచ్ దాతగా అంగన్వాడి టీచర్లకు, చిన్నపిల్లలకు వంటకు కావాల్సిన పప్పు కుక్కర్, ఫ్లిప్ మ్యాట్ అందజేశారు. పౌష్టికఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామసభలో ఉన్నటువంటి గ్రామ పెద్దలను అంగన్వాడి టీచర్, మహిళ సహాయక పొదుపు సంఘాలను గ్రామ దీపికలను అలాగే రేషన్ డీలర్ను గ్రామంలో ఉన్నటువంటి మోలిక వసతులు గ్రామ సర్పంచ్ తెలుసుకొని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఉప సర్పంచ్ అశ్విని, గ్రామ పెద్దలు రాజా, లేళ్ళ రాంబాబు, గ్రామ దీపిక లలిత, అంగన్వాడి టీచర్ సుమల త, నాగమణి, గ్రామసభ నిర్వహించడం జరిగింది పెద్దలు పాల్గొన్నారు.

# మారెళ్లపాడు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం





**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 01;**

అశ్వాపురం మండలంలోని మారెళ్లపాడు పంప్ హౌస్ వద్ద కొనసాగుతున్న నిర్మాణ పనులను పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ వద్ద జరుగుతున్న పంపుల ఏర్పాటు, పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, గుత్తేదారునును ఆదేశించారు. అనంతరం ప్రధాన పంప్ హౌస్‌లో మోటార్ల కప్లింగ్ పనులను పరిశీలించి, సాంకేతిక ప్రమాణాలను పాటిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. ప్రెషర్ మెయిన్ పైప్‌లైన్ ఏర్పాటు పనుల పురోగతిని పరిశీలించి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రెషర్ మెయిన్ మరియు తుమ్మల చెరువు ఫీడర్ కాలువ కలిసే ప్రాంతంలో జరుగుతున్న పనులను పరిశీలించి, ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తయితే ఆయకట్టు రైతులకు సాగునీటి అందుబాటు మెరుగుపడి వ్యవసాయానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ తెల్లం వెంకటేశ్వరరావు డి ఈ శ్రీనివాస్, సంబంధిత శాఖ అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి రమేష్ బాబు, గాదె కేశవరెడ్డి, సర్పంచ్ భూరెడ్డి స్వాతి, తూము పెద రాఘవులు, భూరెడ్డి వెంకటరెడ్డి, బారాజు సంపత్, గొల్లపల్లి నరేష్, సామకూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 01;**



గోదావరి వరదల ఉధృతి నేపథ్యంలో అశ్వాపురం మండలంలోని నెల్లిపాక బంజర, రామచంద్రాపురం గ్రామాల్లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వరద ప్రభావిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వరద పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే గ్రామాల్లోని పరిస్థితులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయక చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వరద బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సూర్య ప్రకాష్, ఎంపిడిఓ ముత్యాలరావు, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి రమేష్, సర్పంచ్ భూరెడ్డి స్వాతి, తోకల వీరయ్య, పగడాల వీరారెడ్డి, మాదిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, భూరెడ్డి వెంకట రెడ్డి, చెంచల రాము తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనానికి తొలి ప్రాధాన్యం



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 01:**

తుర్రవారిగూడెం గ్రామ పంచాయతీ కొమ్ముగూడెం ప్రాంగణంలో సర్పంచ్ కుంజ జాన్ ఉప సర్పంచ్ ధరావత్ హర్ష నాయక్ ఆధ్వర్యంలో బాల గ్రామసభ నిర్వహించి, ప్రజలకు, విద్యార్థులకు పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తూ మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించారు. పచ్చదనాన్ని పెంపొందించడం మన అందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన చిన్నారులకు మొక్కలను పంపిణీ చేయడంతో పాటు, పంచాయతీ పరిసర ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మరియు పిల్లలు కలిసి మొక్కలు నాటారు. పచ్చదనానికి ప్రాధాన్యమిస్తు గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఇంటా మొక్కలు నాటాలని తీర్మానించారు. పిల్లల విద్య, ఆరోగ్యం, రక్షణ మరియు వారి వికాసానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ పెద్దలు మహిళలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫన్ పేరుతో ర్యాగింగ్ చేస్తే జైలు బాటే..

**జూనియర్లకు సీనియర్లు అండగా నిలవాలి**
**న్యాయ చైతన్య సదస్సులో జేఎంఎఫ్‌సీ**
**మెజిస్ట్రేట్ కంబపు సూరిరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 01:**

ఫన్ పేరుతో చేసే ర్యాగింగ్ సరదా కాదని, అది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, ఎంఎల్ఎస్ఏ చైర్మన్ కంబపు సూరిరెడ్డి స్పష్టం చేశారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో ముఖ్య అతిథిగా ప్రసంగించారు.



విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకే ర్యాగింగ్ నిరోధక చట్టం తీసుకొచ్చారని, ర్యాగింగ్ ఎదుటివారిని మానసికంగా, శారీరకంగా బాధించే చర్య అని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వయస్సులో పూర్తిస్థాయి మానసిక పరిపక్వత ఉండక క్షణికావేశంలో నేరాలకు పాల్పడి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని



హెచ్చరించారు. సీనియర్లు జూనియర్లను భయపెట్ట కుండా సోదరభావంతో అండగా నిలవాలని, గౌరవం మంచి వ్యక్తిత్వంతోనే వస్తుందని హితవు పలికారు. మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, వాటి సమాచారాన్ని ప్రిన్సిపాల్ కు, పోలీసులకు అందించాలని కోరారు. ఈ సదస్సులో సీఐ పాటి నాగబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురు కృష్ణ, ప్రిన్సిపాల్ సత్యప్రకాశ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పద్మావతి, న్యాయవాదులు, అధ్యాపకులు, కోర్టు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మల్లెలమడుగు లో తల్లిపాల వారోత్సవం



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 01:**

మల్లెల మడుగు1 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నరసింహారావు, ఉప సర్పంచ్ మహేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడీ టీచర్ రెడ్డి అరుణ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరమని, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు అని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శ్యామసుందర్, ఆశా వర్కర్ సుశీల, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## మొండికుంట లో బాలసభ



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 01:**

మొండికుంట గ్రామపంచాయతీ లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బాలసభ నిర్వహించారు. ఈ బాల సభ కు మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ బాల సభలో విద్యార్థుల్లో ఇద్దరిని బాల అధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకొని విద్యార్థులే వారి యొక్క సమస్యలను బాలసభల్లో తెలియజేసి ఆ సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువస్తే గ్రామపంచాయతీ గ్రామసభలో ఆ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా పారిశుద్ధంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త ను వేరు చేసే విధానాన్ని తెలియజేసారు. అనంతరం స్కూల్లో బాలసభ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మణుగూరులో బీజేపీ నాయకుల నిరసన

**మణుగూరు, ప్రభాత వార్త, ఆగస్టు01:**



లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును వెంటనే అరెస్టు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బాధితురాలికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పున్నం భిక్షపతి, వెంకట్, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుంజ రామకృష్ణ, లింగంపల్లి రమేష్, మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, సాయి, శివప్రసాద్, సుధాకర్ రెడ్డి, తెలగానీ రవికుమార్ గౌడ్, కిషోర్ బాబు, బీర రమేష్, మునిగేల మహేష్, దాట్ల రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన గుమ్మడి నరసయ్య.



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**
సింగరేణిలో 2017-18 సంవత్సరంలో పదవీ విరమణ చేసిన సుమారు 3,200 మంది కార్మికులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మల్లెల వెంకటేశ్వర్లు, టీయూసీఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి, మాజీ కార్మికుడు అహ్మద్ ఖాన్ శనివారం హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2017-18లో పదవీ విరమణ చేసిన కార్మికులకు గ్రాట్యుటీ చట్టం ప్రకారం ఒక్కో కార్మికుడికి రావాల్సిన సుమారు రూ.10 లక్షల వరకు గ్రాట్యుటీని సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ చెల్లించలేదని తెలిపారు. అదే కాలంలో పదవీ విరమణ చేసిన అధికారులకు గ్రాట్యుటీ చెల్లించినప్పటికీ, కార్మికులకు మాత్రం బకాయిలు నిలిపివేయడం అన్యాయమని పేర్కొన్నారు. భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికులు తమ జీవితాలను సింగరేణికి అంకితం చేశారని, ప్రస్తుతం వారిలో చాలామంది వృద్ధాప్యంతో అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమయ్యారని, మరికొందరు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో వారికి రావాల్సిన గ్రాట్యుటీ బకాయిలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంపై గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు కూడా స్పందించడం లేదని వారు పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, ఈ విషయాన్ని పరిశీలించాలని సింగరేణి చైర్మన్‌కు ఆదేశాలు జారీ చేస్తూ వినతిపత్రాన్ని పంపించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ప్రతినిధి బృందం ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది.

## జూలైలో ఇల్లందు ఏరియాలో 1.33 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**
ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జూలై 2026 నెలకు సంబంధించిన బొగ్గు ఉత్పత్తి, బట్వాడా, ఉత్పాదకత వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ కృష్ణయ్య వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, జూలై నెలకు నిర్దేశించిన 2.13 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 1.33 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 63 శాతం లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. అదేవిధంగా, 0.86 లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం ద్వారా, 0.94 లక్షల టన్నుల బొగ్గును ఆర్‌సీహెచ్‌పీ ద్వారా రవాణా చేసి, మొత్తం 1.84 లక్షల టన్నుల బొగ్గును బట్వాడా చేసినట్లు వివరించారు. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఇల్లందు ఏరియాకు కేటాయించిన 9.48 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యానికి గాను ఇప్పటివరకు 6.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 66 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు జీఎం తెలిపారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బొగ్గు ఉత్పత్తిలో కృషి చేసిన అధికారులు, సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులను ఈ సందర్భంగా జీఎం కృష్ణయ్య ప్రత్యేకంగా అభినందించారు.

# మౌలిక వసతుల్లేని మోడల్ మార్కెట్..

**వ్యాపారులకు తీరని కష్టాలు**
**రూ.కోట్ల తో నిర్మించినా సమస్యలే ఎక్కువ**
**పాత మార్కెట్‌కు మళ్లుతున్న వ్యాపారులు**
**పరిష్కారం కోసం ఎదురుచూపులు**

**ఇల్లందు, ఆగస్టు 01, ప్రభాతవార్త:**
ప్రజలకు మెరుగైన వాణిజ్య సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇల్లందు మోడల్ మార్కెట్



ప్రస్తుతం కూరగాయల వ్యాపారులకు ఇబ్బందుల కేంద్రంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కెట్ ప్రారంభమై కొద్దికాలమే అయినప్పటికీ మౌలిక వసతుల కొరత, నిర్మాణ లోపాలు, సరైన ప్రణాళిక లేకపోవడంతో వ్యాపారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మౌలిక సదుపాయాల కొరతతో ఇబ్బందులు మార్కెట్‌లో తాగునీరు, పారిశుధ్యం, వర్షపు నీటి



పారుదల, వాహనాల పార్కింగ్, వ్యాపారుల అవసరాలకు అనుగుణమైన సౌకర్యాలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో వ్యాపార నిర్వహణ కష్టసాధ్యంగా మారిందని వ్యాపారులు వాపోతున్నారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన మోడల్ మార్కెట్‌లోనే కనీస సౌకర్యాలు లేకపోవడం విచారకరమని వారు పేర్కొంటున్నారు. పాత మార్కెట్‌కే మొగ్గు కొత్త మార్కెట్‌లో ఇబ్బందులు ఎక్కువగా ఉండటంతో కొంతమంది వ్యాపారులు తిరిగి పాత కూరగాయల మార్కెట్‌లోనే వ్యాపారం ప్రారంభించారని తెలుస్తోంది. దీంతో కొత్త, పాత మార్కెట్ల మధ్య గందరగోళ పరిస్థితులు ఏర్పడగా, పట్టణంలోని మరికొన్ని ప్రాంతాల్లో కూడా కూరగాయల విక్రయాలు కొనసాగుతున్నాయి. దీనివల్ల వ్యాపారులతో పాటు వినియోగదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుకూల్చివేతలతో ఆందోళన మోడల్ మార్కెట్‌లోని సమస్యలను పరిష్కరించకుండా పాత మార్కెట్‌లోని దుకాణాలు, నిర్మాణాలను తొలగించే చర్యలు చేపట్టడం వ్యాపారుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, అవసరమైన సౌకర్యాలు కల్పించకుండానే కూల్చివేతలు చేపట్టడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. శాశ్వత



పరిష్కారం కోరుతున్న వ్యాపారులు ముందుగా మోడల్ మార్కెట్‌లోని అన్ని లోపాలను సరిదిద్ది, వ్యాపారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, అనంతరం మార్కెట్ నిర్వహణపై స్పష్టమైన విధానాన్ని అమలు చేయాలని వ్యాపారులు కోరుతున్నారు. ప్రజాధనంతో నిర్మించిన మోడల్ మార్కెట్ నిజంగా ప్రజలకు ఉపయోగపడేలా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వైద్య కళాశాలకు పెద్ది పేరుతో నామకరణం చేయాలి

**నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మెప్పించి ఒప్పించి నర్సంపేట పట్టణానికి వైద్య కళాశాలను మంజూరి చేయించి పూర్తి నిర్మాణానికి కృషిచేసిన తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేరును నామకరణం చేయాలని వివిధ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ ఆవరణలో పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. రాజకీయాల్లో దారులు సిద్ధాంతాలు వేరైనా తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్ధతతో నిలబడిన నాయకుడని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటు మలిదశ ఉద్యమంలో నాడు కెసిఆర్ ను కరీంనగర్ జిల్లా కేంద్రంలో అరెస్టు చేసి ఖమ్మం సెంట్రల్ జైలుకు తరలించినప్పుడు ఖమ్మంలో ఒక్క సిపిఐ పార్టీ మాత్రమే కేసీఆర్ ని జైలులో పెట్టకుండా నిల్వరించిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమంలో సిపిఐ బలమైన పాత్ర పోషించిందని అలాగే వరంగల్ జిల్లాలో నర్సంపేట ప్రాంతంలో సిపిఐ పార్టీతో పెద్ది సుదర్శన్ రెడ్డి సమన్వయం చేసుకుంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుక పోవడం లోను, రాష్ట్ర సాధనలో, నియోజకవర్గ అభివృద్ధి లోను తాను చేసిన కృషిని ఎవ్వరూ విస్మరించ లేదన్నారు, ¬




## సెప్టెంబర్ 1న కార్మికుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలి



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**
సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో ఐఎఫ్‌టీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా సదస్సు, ప్రదర్శనను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. సీతారామయ్య పిలుపునిచ్చారు. శనివారం ఇల్లందులోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతో పాటు కనీస వేతనాన్ని నెలకు రూ.28 వేలకు పెంచాలని, కాంట్రాక్ట్, స్కీమ్ వర్కర్లందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. హమాలీ, మోటార్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులపై అమలు చేస్తున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మరింత మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డి. ప్రసాద్, ఎం.డి. రాసుద్దీన్, తోడేటి నాగేశ్వరావు, గౌని నాగేశ్వరరావు, కొప్పుల శ్రీనివాస్, రావూరి ఉపేందర్‌రావు, పందిర్లపల్లి వీరన్న, నరాటి వెంకన్న, మంకెన వెంకటేశ్వర్లు, రామిశెట్టి నరసింహారావు, మేకల వినోద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందు మోడల్ మార్కెట్ సమస్యను వెంటనే పరిష్కరించాలి



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:**
పట్టణంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మోడల్ మార్కెట్‌లో మౌలిక సదుపాయాల కొరత కారణంగా కూరగాయల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు దోమల మహేశ్వర్ పేర్కొన్నారు. మార్కెట్ నిర్మాణంలో లోపాలు ఉండటంతో కొంతమంది వ్యాపారులు తిరిగి పాత మార్కెట్‌కు వెళ్లడం వల్ల వివాదాలు నెలకొన్నాయని ఆయన అన్నారు. పట్టణంలోని ఇతర ప్రాంతాల్లో కూడా కూరగాయల విక్రయాలు కొనసాగుతున్నప్పటికీ, వాటిపై చర్యలు తీసుకోకుండా పాత మార్కెట్‌లోని గృహాలను కూల్చే ప్రయత్నాలు చేయడం సరికాదని విమర్శించారు. మోడల్ మార్కెట్‌లోని సమస్యలను ముందుగా పరిష్కరించి, వ్యాపారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, అనంతరం మార్కెట్ నిర్వహణపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ వెంటనే జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ తరఫున కోరారు.

# మానవత్వం చాటిన శ్రీరామ లయన్స్ క్లబ్

**గోదావరి వరదల్లో సేవా స్ఫూర్తి**

**వందలాది మందికి భోజనం పంపిణీ**

భద్రాచలం క్రైమ్, ఆగస్టు 1( ప్రభాతవార్త): గోదావరి వరదల కారణంగా భద్రాచలం-కూనవరం ప్రధాన రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో వివిధ రాష్ట్రాలకు చెందిన వందలాది లారీలు మార్గమధ్యంలో నిలిచిపోయాయి. దీంతో లారీ డ్రైవర్లు, క్లీనర్లు, వలస కూలీలు ఆహారం, తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన శ్రీరామ లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం సభ్యులు




మానవతా దృక్పథంతో ముందుకొచ్చి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారిపై చిక్కుకుపోయిన వందలాది మంది ప్రయాణికులకు భోజనం పంపిణీ చేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, సిద్దా రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య రంజిత్, భరత్ కుమార్, ఉప్పాడ రామ్‌ప్రసాద్ రెడ్డి, అబ్బినేని శ్రీనివాస్, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ గంగా ఫిల్లింగ్ స్టేషన్‌కు చెందిన రవి కుమార్ తదితరులు పాల్గొని అన్నవితరణను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఎల్లప్పుడూ సేవలందించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉంటుందని తెలిపారు. "మానవ సేవే మాధవ సేవ" అనే లక్ష్యంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు, వరదలతో చిక్కుకున్న ప్రయాణికులు అభినందించారు




## కాంగ్రెస్ నాయకుడు కక్కిరాల రత్నాకర్‌రావు మృతి

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారె**

దమ్మపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:



దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ సోదరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కక్కిరాల రత్నాకర్ రావు శనివారం అనారోగ్యంతో మరణించారు. కాగా ఆయన మరణవార్త తెలిసిన వెంటనే శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట చేరుకుని రత్నాకరరావు పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీకి ఆయన అందించిన సేవలకు గుర్తుగా, ఆయన పార్థివదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి గౌరవాన్ని అంకితం చేశారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. రత్నాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, పగడాల రాంబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్, పాందేటి పెద్ద వెంకటేశ్వర రావు, పిట్టల శ్రీను, చిన్నశెట్టి గోపి, దారా శ్రీను, దారా సతీష్, జి నాగరాజు, దేవయ్య, అయ్యప్ప, జెట్టి వెంకటేశ్వర రావు, నాగేంద్ర, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సిపిఐ నేత దూసరి గోపాలరావు

చింతకాని, ప్రభాతవార్త



చింతకాని మండలం నేరడ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలతో కలిసి కూర్చొని మధ్యాహ్న భోజనం చేశారు. వంట గదిని పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న అన్నం, కూరల నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. "పిల్లలకు రుచిగా, పౌష్టికంగా భోజనం అందిస్తున్నారా? కూరలు బాగున్నాయా?" అంటూ విద్యార్థులను అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పిల్లలు సంతోషంగా భోజనం చేస్తుండటం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలవుతోందని, పిల్లల చదువుతో పాటు ఆరోగ్యం పైన కూడా అందరం శ్రద్ధ వహించాలని దూసరి గోపాలరావు అన్నారు.



## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఆరెంజ్ డే వేడుకలు

పాల్వంచ, ఆగస్టు 1, ప్రభాత వార్త: పట్టణంలోని ఒడ్డుగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం ఆరెంజ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు ఉత్సాహంగా ఆరెంజ్ రంగు దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఆరెంజ్ రంగు బెలూన్లు, పండ్లు, వివిధ వస్తువులతో తరగతి గదులను ఆకర్షణీయంగా అలంకరించగా, చిన్నారులు తమ ప్రతిభతో అందరినీ అలరించారు. ఆరెంజ్ రంగు ప్రాధాన్యతను పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో రంగులపై అవగాహనతో పాటు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా ములుగూరి నక్షత్ర (ఎల్‌కేజీ) నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులకు యూనిఫామ్‌ల పంపిణీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 1 ప్రభాతవార్త: సుజాతనగర్ మండలంలోని గరిబ్పేట గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం తండా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూసం దివ్యతేజ, పంచాయతీ కార్యదర్శి రోహిణి పాల్గొని చిన్నారులకు యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చిన్నారులు ప్రతిరోజూ అంగన్‌వాడీ కేంద్రానికి హాజరై విద్యతో పాటు పోషకాహారం కూడా పొందాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శైలజ, ఆయా పద్మ, చిన్నారుల తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు బ్యాగులు, దుస్తులు పంపిణీ

దమ్మపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం ఆశ్రమ గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు ప్రభుత్వం ద్వారా మంజూరి కాబడిన బ్యాగులు, దుస్తులు, బూట్‌లను పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాట్ల రామదాసు పాల్గొనగా ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదువు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచఎం చంద్రకళ, ఉపాధ్యాయులు ముత్యాలరావు, సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల గుండెల్లో నిలిచిన నాయకుడు స్వామిగౌడ్

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

చింతకాని, ప్రభాతవార్త : నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు దూసరి స్వామిగౌడ్ అని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు శుక్రవారం రాత్రి నేరడ గ్రామంలో జరిగిన స్వామిగౌడ్ 24వ వర్ధంతి సభలో సురేష్ మాట్లాడుతూ హైదరాబాద్ నుండి చింతకాని మండలం నేరడ గ్రామంలో స్వామిగౌడ్ అడుగు



పెట్టిన రోజుల్లో అగ్రవర్ణాల చేతుల్లో




నలిగిపోతున్న నిరుపేదలను చూసి చలించిపోయారన్నారు కమ్యూనిస్టు సిద్ధాంతాలను ఆచరిస్తూ పెత్తందారులను ఎదిరించి వందల ఎకరాల బంజర భూములను పేదలకు పంచి పెట్టిన ఘనత స్వామిగౌడ్ నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు గ్రామంలో పాఠశాల నిర్మించి విద్యావకాశాలు కల్పించిన మహానుభావుడు స్వామిగౌడ్ అన్నారు. గ్రామ సర్పంచ్ గా ప్రజలకు ఎనలేని సేవలు అందించారన్నారు. స్వామిగౌడ్ స్ఫూర్తితో నిరుపేదలకు అండగా వారి సమస్యల పరిష్కారం కోసం నేటికి వారి కుటుంబ సభ్యులు శ్రీరాములు, నేతాజీ, గోపాలరావు కళ్యాణ్ లు పనిచేస్తున్నారన్నారు. నేడు సర్పంచ్ గా నేతాజీ గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు అనంతరం స్వామి గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లికార్జునరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు దూసరి శ్రీరాములు మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామసర్పంచ్ దూసరి నేతాజీ గ్రామ ఉపసర్పంచ్ కోట బాలేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోగుల ఆది గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు సిపిఐశాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి, మట్టా రవి కాటిరాల మహేష్ గూనుగుంట్ల వెంకన్న అమదాల వెంకటేష్ దోని వెంకన్న రాగం లింగరాజు కొల్లి సతీష్ సైదా గోగుల వెంకట్రావు ప్రవీణ్ కోట వీరయ్య ఆంతోని జి నవీన్ బత్తుల కృష్ణ పులిపాటి లక్ష్మీ నరసింహాపతి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ఆళ్లపల్లి 01 అగస్టు ప్రభాతవార్త: ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలను సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే శనివారం కోయగూడెంనుంచి ద్విచక్ర వాహనంపై ఆళ్లపల్లి వస్తున్న కార్తీక్ రాయపాడు గ్రామం వద్ద కిన్నెరసాని మూలమలుపు రాగానే ఆళ్లపల్లి నుండి గుర్తుతెలియని ద్విచక్ర వాహనం తో వెళ్తున్న వ్యక్తి కార్తీక్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో కిందపడి గాయాలయ్యాయి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం 108కి సమాచారం ఇవ్వడంతో ఆళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు .

# యువతను అభివృద్ధి పదం వైపు నడిపించడమే లక్ష్యం

**కారేపల్లి ఆగస్టు 1ప్రభాతవార్త**

యువతను అభివృద్ధి పదం వైపు నడిపించే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రజ్వల యువజన సంఘం కృషి మరువలేనిదని మేరా భారత్ లో యువకులు ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ విజయ్ కుమారి అన్నారు.మేరా యువ భారత్ ఖమ్మం ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో సింగరేణి,కామేపల్లి మండలాల్లో యూత్ డెవలప్మెంట్ క్యాంపెనింగ్ ప్రోగ్రాం జిల్లా యువజన అధికారి వెంకట్ రాంబాబు ఆదేశాల మేరకు అకౌంట్ ఆఫీసర్ భానుచందర్ గారి సహకారంతో నిర్వహించారు. యువజన వికాస ప్రచారం ముగింపు కార్యక్రమాన్ని శనివారం



కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. మై భారత్ ఖమ్మం ప్రజ్వల యువజన సంఘ ఈ కార్యక్రమాన్ని 5 రోజులు పాటు 50 గ్రామాల్లో యువజనలు మహిళలు యువజన మహిళా సంఘాలు లేని ప్రాంతాల్లో సంఘాలను ఏర్పాటు చేసి వారిని మై భారత ఖమ్మంలో అనుసంధానం చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చ భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరూ మైభారతలో రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి అని దీనివల్ల యువతి ,యువకులకు మరెన్నో అవకాశాలు ఉపయోగాలు ఉన్నాయనీ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి ఓ తమ్మిశెట్టి శ్రీనివాస్ ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య ఆర్గనైజేషన్ వాలంటీర్స్ జి మాధురి, ఎల్ వెంకటేష్, సిహెచ్ ప్రభుదాసు, లోకేష్,కళాశాల అధ్యాపకులు తమ్మిశెట్టి శ్రీనివాస్,దుర్గాప్రసాద్ రాజ్యలక్ష్మి సాజిదా లక్ష్మీనారాయణ రాంబాబు కాసిం వనిత యాకూబ్ పాషా యాకయ్య , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శాకంబరీ రూపంలో కోట మైసమ్మ అమ్మవారు

**కారేపల్లి ఆగస్టు 1 ప్రభాతవార్త**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారు ఆదివారం భక్తులకు శాకాంబరి రూపంలో దర్శనం ఇవ్వనున్నట్లు దేవాదాయ శాఖ ఈవో వెంకటేశ్వర్లు పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు అన్నారు, ఆలయ ప్రాంగణంలో శనివారం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు భారీ సంఖ్యలో ప్రజలు వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలన్నారు. ఆలయ పూజారి కైలాస శర్మ శాకాంబరి విశిష్టతను వివరిస్తూదేవి శాకాంబరి అమ్మవారు దుర్గాదేవి యొక్క ఒక అవతారం. భూమిపై కరువు, ఆహార కొరత ఏర్పడినప్పుడు జీవులను రక్షించడానికి దుర్గాదేవి శాకాంబరి రూపాన్ని



ధరించారన్నారు. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ఆకుకూరలు మరియు సమస్త వృక్షసంపదకు అధిష్ఠాన దేవత. అమ్మవారు అన్నారు. శాకాంబరి దేవి అనుగ్రహం వల్లే భూమిపై ఆహారం, నీరు సమృద్ధిగా లభిస్తున్నాయని ప్రజల విశ్వసిస్తారు. అని తెలిపారు. అందుకే శాకాంబరి నవరాత్రుల్లో అమ్మవారిని ప్రత్యేకంగా ఆరాధిస్తారు.శాకాంబరి దేవి బనశంకరి దేవి, వనదేవి, శంకరి, శతాక్షి దేవి వంటి అనేక నామాలతో ప్రసిద్ధి చెందిందన్నారు. మహర్షులు హిమాలయాలకు వెళ్లి ఆది పరాశక్తి జగదాంబను భక్తితో ప్రార్థించారు. వారి ప్రార్థనలకు ప్రసన్నమైన అమ్మవారు శతాక్షి దేవి రూపంలో ప్రత్యక్షమయ్యారు. ఆమె అనేక నేత్రాలతో అలంకరించబడి ఉన్నారు. ఋషుల బాధను చూసి ఆమె కన్నీళ్లు వర్షంగా కురిశాయి. ఆ కన్నీళ్లు తొమ్మిది పగళ్లు, తొమ్మిది రాత్రులు నిరంతరం కురిసి నదులుగా మారాయి. భూమి అంతా నీటితో నిండిపోయింది.ఆ తర్వాత మానవులకు ఆహారం లేదని గ్రహించిన అమ్మవారు పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ఆకుకూరలు, ఔషధ మొక్కలు ప్రసాదించి సమస్త జీవులను ఆకలి, వ్యాధుల నుండి రక్షించారు. అప్పటి నుండి ఆమె శాకాంబరి దేవిగా ప్రసిద్ధి చెందినట్లు తెలిపారు.

## నేడు కామేపల్లి లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

కామేపల్లి టౌన్ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు కామేపల్లి ట్రాన్స్ కో లైన్ ఇన్స్పెక్టర్ సుధా శ్రీనివాసరావు శనివారం తెలిపారు.11 కెవి లైన్ కు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున కామేపల్లి, ఊటుకూరు, రామకృష్ణాపురం,లచ్చతండా, కొర్రతండా గ్రామాల ఇండ్లకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## బురదమయమైన రోడ్లకు తక్షణ మరమ్మతులు

**వైరా టౌన్ ఆగస్టు 01 (ప్రభాతవార్త)**

మున్సిపాలిటీ పరిధిలోని అంతర్గత రోడ్ల అభివృద్ధి, మరమ్మతులపై



ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు. శనివారం మరమ్మతులు జరుగుతున్న కూరగాయల మార్కెట్ రోడ్డు, వాసవి కళ్యాణ మండపం రోడ్డును ఆమె పరిశీలించారు. ఏఈ శ్రీమన్యాకు పలు సూచనలు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లను ప్రాధాన్యత ఆధారంగా గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అన్ని అంతర్గత రోడ్లను దశలవారీగా మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ రామచంద్రరావుకు సూచించారు. గత రెండు రోజులుగా కురిసిన ఎడతెరిపిలేని వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో రోడ్లు బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, విషయం తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి మరమ్మతు పనులు ప్రారంభించాలని ఆదేశించామని తెలిపారు. ప్రస్తుతం బురదగా మారిన రోడ్లపై ఎస్‌డస్ట్, కంకర వేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాలన కొనసాగిస్తామని చైర్పర్సన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి టీకా..



**వైరా టౌన్ ఆగస్టు 01 (ప్రభాతవార్త)**

వైరా మండలం రెబ్బవరం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శిశువుల ఆరోగ్య పరిరక్షణకు తల్లిపాలే ఉత్తమమైన ఆహారమని తెలియజేస్తూ శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు రోహిణి, భాగ్యలక్ష్మి,అన్నపూర్ణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యం, శిశువుల ఎదుగుదలలో వాటి పాత్ర,తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల జ్యోతి మాట్లాడుతూ, ప్రతి తల్లి తన బిడ్డకు జననం నుంచి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు.అనంతరం ఏఎన్ఎం ఉమా జ్యోతి, ఆశా వర్కర్లు రజనీ దేవి, కోటేశ్వరి తల్లులకు పోషకాహారం,పరిశుభ్రత, శిశు సంరక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కాంపల్లి ధనలక్ష్మి, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ, ప్రతి శిశువుకు తల్లిపాలను అందించాలనే సందేశాన్ని అంగన్వాడి టీచర్లు ప్రజలకు చేరవేశారు.




## అంగన్వాడీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**కారేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవా౹**

ప్తపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కారేపల్లి మండలం, వెంకటీయ్య తండాలో ఉన్న గిద్దవారిగూడెం టు అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఘనంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ జర్పుల శాంతి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమని, పుట్టిన తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. తల్లిపాలు శిశువుకు తొలి ఆహారం, తొలి టీకా, ప్రకృతి ప్రసాదించిన అమృతమని పేర్కొన్నారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తల్లులు తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించుకోవాలని, శిశువుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లి తల్లిపాలను తప్పనిసరిగా అందించాలని శాంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

**.ఏన్కూరు, ఆగస్టు 01, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెలలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ మ రియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతి నెల ఒకటోవ తేదీన జీతాలు బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారని. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 120 మంది డీ ఎస్సీ 2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు ఆగస్టు ఒకటో తేదీన వారి జీతాలు బ్యాంక్ అకౌంట్లో జమ అయిన్నాయ ని 2008 కాంట్రాక్ట్ టీచర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగళ్ల శేషు తెలిపారు. రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతినెలా సకాలంలో జీతాలు పడడం వలన మరింత సమర్థవంతంగా బోధన నిర్వహించగలం అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులతో పాటు తమకు సమానం గా 12 నెలల వేతనాలు ఇవ్వాలని..ప్రతి సంవత్సరం ఆటో రెన్యువల్ చేయాలని వేడుకున్నా రు. సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం సహకరిస్తున్న ఉపాధ్యాయ సంఘాలకు కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ పెండ్యాల ప్రశాంతి , ట్రెజరర్ పోట్ల సురేష్ పా ల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలను సంద ర్శించిన డిప్యూటీ డైరెక్టర్



**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాత వార్త:**

కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ను డిప్యూటీ డైరెక్టర్ ఫిరంగి, ఏ సి ఎం ఓ ఎల్.రాములు శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సంద ర్భంగా పదో తరగతి విద్యా ర్థులు, మూడోవ తరగతి విద్యార్థులను సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. నూతన మెలకువలను వివరించారు.పాఠశాలలో డిజిటల్ బోర్డులను కూడా పరిశీలించారు.అనంతరం వసతి గృహ పరిసరాలను పరిశీలించి వారు సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయు డు బి.రఘునాథ్, మ్యాట్రిన్ స్వర్ణలత,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో గ్యాస్ అక్రమ దందా

### కేజీ 250 రూపాయలు అడ్డాగా మారిన ఎన్ఎస్పి
### ఇదే అదునుగా గ్రామాల్లో కూడా....

కల్లూరు, ఆగస్టు 01, ప్రభాతవా ర్త

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రైవేటు వ్యక్తులు అక్రమ దందా చేస్తూ ఒక ఊరికి ఇద్దరు ముగ్గరు బ్లాక్ మార్కెట్ చేసుకొని అమ్మేస్తున్నారు .దాంతో పాటు కల్లూరు లోని ఎన్ఎస్పి క్రాస్ రోడ్ జాతీయ రహదారి ఇరువైపులా కొందరు వ్యక్తులు లారీల డ్రైవర్లకు అమ్మేసుకుంటున్నారు అదేవిధంగా చెన్నూరు , చిన్న కోరుకోండి ,పెద్ద కోరుకొండి, తదితర గ్రామాలలో అదనపు ధరలకు విక్రయిస్తున్నారు. ఇప్పటికీ లబ్ధిదారుల పుస్తకాలు గ్రామాల్లో



పలువురికి సంబంధించిన గ్యాస్ బుకింగ్ పుస్తకాలు బ్లాక్ మార్కెట్ నిర్వహణ వారి వద్ద ఉంచుకొని వ్యాపారాలు చేస్తున్నట్లు చర్చలు కొనసాగుతున్నవి. కల్లూరు జాతీయ రహదారి వెంబడి, రాజమండ్రి, విజయవాడ, జంగారెడ్డిగూడెం, హైదరాబాద్ ,వెళ్లే భారీ వాహనాల డ్రైవర్లు వారి అవసరాల కోసం భోజనం తయారు చేసుకునేందుకు గ్యాస్ ను ఎంత ధర కైనా కొనుగోలు చేసుకుని వాడుకుంటున్నారు. ఈ విధంగా ఆదనపు ధరను సొమ్ము చేసుకుని అదనపు బాదుడుతో అక్రమార్జన చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో రెండు మూడు పాయింట్లు పెట్టి గ్రామాల్లో కొందరు వ్యక్తుల అక్రమార్జన చేస్తున్నట్లు చర్చలు కొనసాగుతున్నవి. అక్రమ వ్యాపారులు లారీ డ్రైవర్ల జేబులకు చిల్లు పొడుస్తున్నారు. దీంతో లారీ డ్రైవర్లు మరియు ఇతరులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక లబోదిబోమంటున్నారు. ఈ విషయమై సివిల్ సప్లై డిటిని వివరణ కోరగా పరిశీలించి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

# మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించాలి....

### జిఎం కార్యాలయం ముందు ఐఎన్టీయూసీ ధర్నా....

సత్తుపల్లి ఆగస్టు 1 ప్రభాత వా ర్తత

ెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ డా. బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు , సత్తుపల్లి ఏరియా ఇంచార్జ్ రజాక్ సూచనల మేరకు , ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఐఎన్టీయూసీ శ్రేణులతో కలిసి సత్తుపల్లిఏరియాలోని జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.యర్ సి.హెచ్.పి , జె.వి.ఆర్ డిస్పెన్సరీ కార్మికులతో సత్తుపల్లి జి.ఎం కార్యాలయం ముందు శనివారం మహాధర్నా నిర్వహించారు.సింగరేణి సంస్థ పరిరక్షణ కొరకు , కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 4 నుండి 11 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాక్ ల వేలంలో మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణి సంస్థకు కేటాయించాలని జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, తాజా జనరల్ మేనేజర్ ఎస్ వెంకటాచారి ల కు వినతిపత్రం అందజేశారు. ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతి కుమార్ , కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ , తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలి అని , తెలంగాణ రాష్ట్రానికి కొంగు



బంగారంగా ఉండే సింగరేణి , రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా ఉండే సింగరేణి సంస్థ అని 137 సంవత్సరాల అనుభవం , అధునాతన టెక్నాలజీతో బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బొగ్గు బ్లాక్ లను కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకే కేటాయించాలని , తాడిచర్ల 2 బొగ్గు బ్లాక్ పూర్తిగా సింగరేణి సంస్థ ద్వారా మాత్రమే నడిపించాలని స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు సింగరేణి సంస్థ ద్వారా కల్పించడానికి వీలుగా ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన బొగ్గు బ్లాక్ ల వేలంలో పాల్గొని కోయగూడెం బ్లాక్ , సత్తుపల్లి ఓసి 3 బ్లాక్ ప్రైవేట్ పారిశ్రామిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం అలాట్మెంట్ చేయడం జరిగింది. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇలాంటి మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభం కానందున సింగరేణి సంస్థ అనుభవం , సాంకేతిక సామర్థం పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సింగరేణి సంస్థకు కేటాయించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు బ్రాంచ్ సెక్రటరీ లు నాగ ప్రకాష్ , మురళికృష్ణ ,బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షట్రక్ బాబు , అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పొట్టి కిరణ్ , ట్రెజరర్ సుదర్శన్ , ఆర్గనైజర్ సెక్రెటరీ నజీర్, యశ్వంత్ రెడ్డి, వేణునాథ్, పిట్సెక్రెటరీలుసీతారామరాజు , షణ్ముఖ చారి , నాగేష్ , నాగేశ్వరావు ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు , డి.ఎల్.ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి 17 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

సత్తుపల్లి ఆగస్టు 1 ప్రభాతవా ర్త

ఆగస్టు 23, 24వ తేదీలలో సత్తుపల్లి పట్టణంలో జరగబోయే ఏఐటీయుసి ఖమ్మం జిల్లా 17వ మహాసభలను జయప్రదం చేయాలని, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణకోరారు.శనివారం మండల పరిధిలోని గంగారం, రామానగరం గ్రామాలలో జరిగిన తాపీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాన్నిఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూఈనెల 23, 24 తేదీలలో సత్తుపల్లి పట్టణంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా 17 మహాసభలను జయప్రదం చేయాలని, కార్మికులకు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు లో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను కార్మికుల ఖాతాలో జమ చేసే విధంగా కార్మిక శాఖ అధికారులు చొరవ



తీసుకోవాలని అన్నారు. భవన నిర్మాణ రంగా కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ జిల్లా నాయకులు తడికమల్ల యోబు, కంచి శ్రీనివాసరావు, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కనపర్తి మాల్యాద్రి, పలగాని శీను, రఘు, భవాని, గురవయ్య, జానయ్య,సత్యనారాయణ, వెంకటేశ్వరావు, చిరంజీవి, వెంకటేశ్వరావు, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజన ప్లేట్ల వితరణ



కల్లూరు, ఆగస్టు 01, ప్రభాతవా ర్త

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 15 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు, పెనుబల్లి మండలం లో రెండు పాఠశాలలకు, మొత్తం 17 ప్రాథమిక పాఠశాలలకు 750 మధ్యాహ్న భోజన ప్లేట్లను (90000) విలువ కలిగిన వాటిని స్ఫూర్తి ఫౌండేషన్ దాతల సహాయంతో కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ వారి ద్వారా పాఠశాలల హెచ్ ఎమ్ లకు అందజేయడం జరిగింది. ఇప్పటివరకు కల్లూరు మున్సిపాలిటీలో అన్ని ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన ప్లేట్లను 100 పూర్తి చేయడం జరిగింది పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, స్ఫూర్తి ఫౌండేషన్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి



కల్లూరు, ఆగస్టు 01, ప్రభాతవా ర్త

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా కల్లూరు మున్సిపాల్టీ పరిధిలోని గోపాలదేవబోయినపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రుపట్ల సెక్టార్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని. అందులో పోషక విలువలు ఉంటాయని బిడ్డకు తల్లికి అనుబంధం ఉంటుందని వ్యాధుల బారి నుండి కాపాడవచ్చని ముర్రుపాల యొక్క ప్రాముఖ్యత వివరించారు. గ్రామ పోషణ ఆరోగ్య దినం నిర్వహించి గర్భిణి, బాలింతలు, పిల్లకు వ్యాధి నిరోధక టీకాలు హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో వాక్సినేషన్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శిరీష, నవ్య టీచర్, ఏఎన్ఎమ్ కుసుమ కుమారి, అంగన్వాడీ టీచర్స్ జ్యోతి, ఆశ సాయిధమ్మ కృష్ణవేణి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# మెప్మా సీవో ప్రసాద్ కి సన్మానం...

సత్తుపల్లి ఆగస్టు 1 ప్రభాత వార్త



సత్తుపల్లి మున్సిపాలిటీలో మెప్మా సి ఓ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ వి ప్రసాద్ శనివారం స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, కౌన్సిలర్సు, వారు సిబ్బంది స్వచ్ఛందంగా రాజీనామా చేసిన ప్రసాదును కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన విధి నిర్వహణలో చేసిన సేవ గురించి కొని ఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, మేనేజర్ శ్రీనివాస్, టి పి ఓ కే రాజు, ఆర్ ఐ కె దిలీప్ కుమార్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ మెంబెర్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగ సమస్యలపై ఉద్యమించాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్య రంగ సమస్యల పై సిపిఎం పార్టీ కార్యకర్తలు ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం(రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం ఆ పార్టీ మండల నాయకులు రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు విద్య వైద్య రంగ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ లో కనీస సౌకర్యాలైన



మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, పారిశుద్ధ్య లోపం, ప్రహరీ గోడలు లేకపోవడంతో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలతో తీవ్ర భయాందోళనతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ అవస్థలు పడుతున్నా రన్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులు, సబ్ సెంటర్లు, పశువుల ఆసుపత్రులలో అవసరమైన సిబ్బంది లేకపోవడం, కనీస సౌకర్యాలు విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, మందుల కొరత, అవసరమైన పరికరాలు అందుబాటులో లేక రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేసి అధికారులపై ఒత్తిడి పెంచాలన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టనున్న ఉద్యమంలో రైతాంగం, కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కే.వి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు భూక్యా కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, దేగల వెంకటేశ్వరరావు, మండవు మురళీకృష్ణ, బొడ్డు మధు, బలుసు ప్రమీల, శీలం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# టిజేఎస్ జిల్లా నూతన అధ్యక్షుడుగా మదాసు నియామకం

**నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

తెలంగాణ జనసమితి (టిజేఎస్) జిల్లా అధ్యక్షుడుగా కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన మాదాసు శ్రీనివాసరావు నియామకమైనారు. ఈ మేరకు టిజేఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. టిజేఎస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడుగా నియామకమైన మాదాసు శ్రీనివాసరావును శనివారం ఆ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు శాలువాలు కప్పి సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా టిజేఎస్ జిల్లా నూతన అధ్యక్షుడుగా నియామకమైన మాదాసు శ్రీనివాసరావు



మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలు అప్పగించిన టిజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండ రామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్ గౌడ్, గోపగాని శంకరరావు, జంట నగరాల అధ్యక్షులు మేకపోతుల నర్సయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తూ టిజేఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. టిజేఎస్ పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రతి గడపకూ చేర్చడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు, మండది వెంకటేశ్వరావు, తీగ రాములు, బోయిన రామనాధం, గూగులోత్ ఆంజనేయులు, కర్లపూడి కోటయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు తండాలో డెంగ్యూ కలకలం



**తిరుమలాయపాలెం ప్రభాతవార్త్ ఆగస్టు 1.**

మండలంలోని బచ్చోడు పి హెచ్ సి పరిధిలోని బచ్చోడు తండాలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ అర్జున్ గౌతమ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో డెంగ్యూ బారిన పడిన గుగులోత్ భద్రమ్మ (40) నివాసానికి వైద్య బృందం వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్లేట్లెట్ కౌంట్ 1,15,000 క్యూబిక్ మిల్లీమీటర్లుగా నమోదైందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆమెకు ఎలాంటి ప్రమాదం లేదని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోందని పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామంలో డెంగ్యూ నివారణ చర్యలను పరిశీలించిన వైద్య బృందం, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు . జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి వంటి డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి చికిత్స పొందాలని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారి బాలునాయక్ ,హెచ్ వి మాధవి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వర్కర్లు కవిత, సుజాత, పంచాయతీ కార్యదర్శి ఉష, వివో ఏ ధరావత్ జయ, అంగన్వాడి టీచర్ సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు

### వరద పరిస్థితిని పరిశీలించిన అధికారులు

**పినపాక, ప్రభాత వార్త, ఆగష్టు 01.**

మండల పరిధిలోని పాతరెడ్డిపాలెం గ్రామపం చాయతీ చింతల బయ్యారం ప్రాంతంలో గోదావరి వరద పరిస్థితిని శనివారం అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి,ఎంపిడిఓ



సంకీర్త్, ఎంపివో వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్,గ్రామ కార్యదర్శి కృష్ణవేణి, జీపీఓ సతీష్ కలిసి ముంపు ప్రాంతా లను సందర్శించి వరద పరిస్థితిని అంచనా వేశారు.స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగకుమారి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రేగాను సస్పెండ్ చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 01:**



యువతిని నమ్మించి లైంగికంగా వేధించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు రాజకీయాలకు అనర్హుడని, ఆయనను తక్షణమే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్, కురం రవి డిమాండ్ చేశారు శనివారం . మణుగూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... యూట్యూబ్ ఛానల్ బాధ్యతల పేరుతో ఓ అమాయక ఆడబిడ్డను నమ్మించి లైంగిక ఇబ్బందులకు గురిచేయడం అత్యంత దారుణమైన విషయమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండి ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడటం నియోజకవర్గానికే చెడ్డపేరు తెచ్చిపెట్టిందని మండిపడ్డారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నూరపరెడ్డి తరుణ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దొబ్బల వెంకటప్పయ్య, సీనియర్ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడి బాబు, తుపూడి శ్రీను, దొడ్డపనేని మధు, చింతల కృష్ణ, దేశబోయిన లవకుమార్, బత్తుల శ్రీను, గుడికందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## సర్ లో నేలకొండపల్లిని ప్రథమ స్థానంలో నిలిపిన బిఎల్ఓలు,

**నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :**

సర్ ప్రక్రియను జిల్లా లోనే మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపిన బిఎల్ఓలు, బిఎల్ఏలు ఎంతో అభినందనీయులని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య తెలిపారు. శనివారం విలేకరులతో బొందయ్య మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలు, సలహాలు, నిత్యం పరివేక్షణలో సర్ ప్రక్రియను బిఎల్ఓ లు, బిఎల్ఏలు సమన్వయంతో పని చేసి జిల్లాలో మండలమును ఆదర్శంగా నిలిపారని చెప్పారు.. సర్ ప్రక్రియ ను విజయవంతం చేసేందుకు సహాయ సహకారా లు అందజేసిన మంత్రి శ్రీనివాసరెడ్డికి, బిఎల్ఓ లకు, బిఎల్ఏ లకు, మండల అధికార యంత్రాంగానికి, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, సర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ నాగ సీతారాములు, బిఎల్ఏల నియోజకవర్గ ఇంచార్జ్ జొన్నలగడ్డ రవి, మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డికి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడాలి గోవిందరావు, సర్ ప్రక్రియ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సర్ విజయవంతంగా ముగిసిన మ్యాపింగ్

**నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నేలకొండపల్లి మండల తహశీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని మండల తహశీల్దార్ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో తహశీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోనే మొదటగా పూర్తి చేసి మండలం నిలిచిందన్నారు. మండలం లోని మొత్తం 32 గ్రామ పంచాయతీలలో కార్యక్రమం పూర్తి చేసినట్లు తెలిపారు. 233 పోలింగ్ స్టేషన్ నుంచి 291 పోలింగ్ స్టేషన్ వరకు నూరు శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం ఓట్లు 49,395 ఓట్లు ఉండగా మ్యాపింగ్ తరువాత 47,069 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. 2,326 ఓట్లు డెత్, షిఫ్టింగ్, డబుల్ ఓట్లు ఇతరత్రా వాటిని తొలిగించినట్లు తెలిపారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసే వరకు బీఎల్వో లు విశేషంగా కృషి చేశారని చెప్పారు. అందుకు సహకరించిన బీఎల్ఏ లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలం గడువు కంటే ముందుగా పూర్తి చేసి ఆదర్శంగా నిలిపిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీరాన్ని పరిశీలించిన డీఎస్పీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 01:**



మణుగూరు మండలం కమలాపురం గోదావరి తీర ప్రాంతాన్ని, వరద ప్రవాహ పరిస్థితిని మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి శనివారం పరిశీలించారు. అధికారులతో కలిసి తీర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ముంపు ముప్పు ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, తహసీల్దార్ అద్దంకి నరేష్, సీఐ నాగబాబు, ఎంపిడీఓ శ్రీకాంత్, ఎంపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాని అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

**-ప్రతిపాదనలు త్వరితగతిన ఖరారు చేసి అమలు దశలు తీసుకురావాలి.**

**-పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.**



**కలెక్టరేట్ ఆగస్టు 1 (ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లాలోని చెరువులు, సరసుల్లు, నది తీర ప్రాంతాలు సహా ప్రకృతి సిద్ధమైన నీటి వనరులను ప్రజలను ఆకర్షించే పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి, రాష్ట్రంలోని అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో జిల్లాలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనులు పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని చెరువులు, నీటి వనరుల ప్రతిపాదించిన పర్యాటక అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు కల్పన, అందుబాటులో ఉన్న భూమి వివిధ ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలకోట, చింతకాని, ముత్తారం, చిరుమర్రి, బయ్యారం, మాటూరు సరస్సు, వైరా, పాలేరు రిజర్వాయర్, మధిర రివర్ ఫ్రంట్, ఇనియాద్రమ్మ, జమలాపురం, మామనూరు లేక్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ జిల్లాల్లో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం నీటి వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేకపోతే ప్రత్యామ్నాయ ఇంజనీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని సూచించారు. శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసే పర్యాటక అభివృద్ధికి ప్రతిపాదనలు సరిత గతన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన పర్యాటక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడబోమని పేర్కొన్నారు. మధిర రివర్ ఫ్రంట్ అభివృద్ధి పనులు ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా, నాణ్యత తో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సహసిద్ధమైన నీటి వనరులు పర్యావరణ పరిరక్షి ంచడంతో పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో డి.ఎఫ్.ఓ అనూజ్ అగర్వాల్, టూరిజం ఎస్సీ సరిత, టూరిజం అధికారి బి సుమన్ చక్రవర్తి, టీజీ టీడీసి, సీపీఎస్ఎ ప్రతినిధులు ఎన్ రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, స్మిత, హరికృష్ణ, ఎన్ఎస్ఎస్ సలావుద్దీన్, ఐక్యాడ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలి

**-ఫ్రైడే డ్రై డేను తప్పకుండా నిర్వహించాలి**

**-దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన డిఎంఅండ్‌హెచ్ఓ తుకారం రాథోడ్**

**దుమ్ముగూడెం, ఆగస్టు 1 (ప్రభాతవార్త):**



వరద ముంపుకు గురైన గ్రామాల్లో ఉన్న గర్భిణీ స్త్రీల పట్ల వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని దుమ్ముగూడెం పిహెచ్సికి తరలించి సురక్షి తంగా ఉంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ తుకారం రాథోడ్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం దుమ్ముగూడెం పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతోపాటు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీధర్, డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ ప్రతాప్‌లు పీహెచ్‌సీని సందర్శించారు. గోదావరి వరద వస్తున్న నేపథ్యంలో తీసుకువలసిన జాగ్రత్తలు ఈడిడి దగ్గర వున్న హైరిస్క్ గర్భిణీలు సాధారణ గర్భిణీలని ఎంతమందిని తరలించారు అని సమాచారం తీసుకున్నారు. సిబ్బంది వద్ద పీహెచ్సీలలో అన్నీ మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్‌రెడ్డిని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి రిజిస్టర్లను, ల్యాబ్ రిజిస్టర్స్, డెలివరీ రూమ్ మందుల రిజిస్టర్లు డెలివరీల గురించి సీజనల్ వ్యాధుల గురించి టిబి కేసుల గురించి ఎన్‌సిడి కేసులు గురించి జ్వరాలు మలేరియా డెంగ్యూ వ్యాధుల తీవ్రత గురించి డాక్టర్ రుక్మాకర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా చేయాలని ప్రతి మంగళవారం, శుక్రవారం సిబ్బంది నిర్వహించాలని తెలిపారు. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత వరద ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు అంటు వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు.

# వెలుగుమట్ల ఇండ్లు కూల్చివేత రాజ్యాంగ విరుద్ధం

**సంపూర్ణ న్యాయం చేయకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తాం**

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్**

**ఖమ్మం జూలై ప్రభాత వార్త :**

వెలుగుమట్ల ఇండ్లు కూల్చివేత రాజ్యాంగ విరుద్ధమని, వెలుగుమట్ల బాధితులకుసంపూర్ణ న్యాయం చేయకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ అన్నారు. వెలుగుమట్ల మిగిలిన భూదాన బాధితులందరికీ వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి



ఇవ్వాలని వేలాది మందితో జేఏసీ జండాలతో ఖమ్మంలో నిరసన ర్యాలీ నిర్వహించారు . మయూరి సెంటర్ నుంచి వైరా రోడ్డు మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా భూదాన్ భూమిలో నివాసముంటున్న ప్రజల ఇల్లు కూల్చడం అత్యంత అమానుషం ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు . కూల్చినవాడి కులం కూల్చి వేయబడ్డవాడి కులం వేరు కనుకనే ఈ దుర్మార్గం జరిగింది అన్నారు . స్థానిక ఎమ్మెల్యే దీనికి బాధ్యత వహించి రాజీనామా చేయాలి . ప్రభుత్వం తక్షణమే మేల్కొని మిగతా బాధితులందరికీ కూడా వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వాలి . లేనిపక్షంలోరాహుల్ గాంధీ



ఇల్లు ముట్టడి చేస్తామని పేర్కొన్నారు . మా ఎంపీలతో పార్లమెంట్లో వెలుగుమట్ల అంశాన్ని తీసుకువస్తాం అన్నారు. రాష్ట్రపతిని స్వయంగా కలిసి ఏలాంటి పర్మిషన్ లేకుండా ఇల్లు కూల్చిన అధికారులను , ప్రజా ప్రతినిధులను తక్షణమే సస్పెండ్ చేసి కూల్చిన వారి ఇల్లు ఖరీదులను వీరి వద్దనే రికవరీ చేసేదాకా వెలుగుమట్ల బాధితులకు అండగా ఉంటానని అన్నారు . మరో గౌరవ అతిథి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ విషయంలో నిజనిర్ధారణ కమిటీ వేసి మేము పరిశీలించగా ఇది కొందరు భూ బకాసురులు స్వాధీనం చేసుకునేందుకే అధికారులను బ్లాక్ మెయిల్ చేసి ఈ కుట్రకు పూనుకున్నారు . ఇప్పటికే బాధితులకు మద్దతుగా లీగల్ గా నేను మద్దతు ఇస్తూ వస్తున్నాను కానీ మిగతా బాధితులకు ఆ వెలుగుమట్లలోనే ఇల్లు నిర్మించి ఇవ్వకపోతే అందరిపై హైకోర్టులో కేసులు వేస్తాము అని అన్నారు . సుప్రీంకోర్టు దాకా ఈ విషయాన్ని తీసుకువెళతాము ప్రత్యక్షంగా నేనే అమర నిరాహార దీక్షకు పూనుకుంటాను అని తెలిపారు . పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు ఆవేదన చెంది భారీ మహాధర్నాను కొనసాగించి వెలుగుమట్లలోనే వారికి ఇల్లు వచ్చేదాకా అమర నిరాహార దీక్ష చేసిన డా, విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ బాధితులు జేఏసీ ఆధ్వర్యంలో చేసిన మహాధర్నా ఫలితంగానే ప్రభుత్వం దిగివచ్చి 311 ఇల్లు ఇచ్చిందని మిగిలిన వారికి తక్షణమే అదే వెలుగుమట్లలో నిర్మించి ఇవ్వాలని లేనియెడల బాధితులతో రేవంత్ రెడ్డి ఇంటిదాకా పాదయాత్ర కొనసాగిస్తామని అన్నారు . ఖమ్మంలో కొనసాగుతుంది కమ్మ కుల రాజకీయ ఆధిపత్యం అని దానికి ఆజ్ఞ పోస్తుంది తుమ్మల నాగేశ్వరావు అని తన కులాన్ని ప్రేమగా చూడటం వారికి సౌకర్యాలు కల్పించడం రాజ్యాంగ స్పూర్తిగా విరుద్ధమన్నారు . ఈ వెలుగుమట్ల ఘటన వారి కురత్వాన్ని వెలుగు చాటింది . ఇక వారి రాజకీయ సమాధికి పునాదులు పడ్డాయని అన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలో నాయకత్వం వహిస్తున్న వారి సామాజిక వర్గాన్ని కలుపుకొని తుమ్మల నాగేశ్వరరావు ఈ పేద ప్రజల ఇల్లు కూల్చివేతకు సిద్ధపడ్డాడు . ఇది జిల్లా కాదు అని ఇది ఒక కమ్మ దేశమని . ఇక్కడ 90!! గా ఉన్న దళిత బహుజనులు ఆత్మగౌరవం లేకుండా బ్రతుకుతున్నారని వెలుగుమట్ల ఘటన చెప్పకనే చెబుతుందని అన్నారు . 729 ఇల్లు కూర్చోమని ప్రభుత్వమే స్వయంగా ఒప్పుకొని 311మందికి వెలుగుమట్లలో మిగతా వారిని పక్కకు పెట్టగా ఆరు నెలల సుదీర్ఘ మా జేసి పోరాటం ద్వారా మిగతా వారి గోడ ఇల్లు ఇస్తామని కానీ వేరే ప్రాంతంలో ఇస్తామని చెప్పటం మరో కుట్రకు పూనుకున్నారని అర్థమవుతుంది కనుక తక్షణమే వెలుగుమట్లలోనే మిగతా వారికి ఇల్లు ఇవ్వని ఎడల ఖమ్మంలో మరో భూకంపాన్ని చూస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్ , జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తోట్ల ముదిరాజ్ రాఘవేంద్ర , తెలంగాణ విఠల్ , ప్రముఖ న్యాయవాది పంజాకుల లక్ష్మీ ్మనారాయణ , భూధాన్ బాధితులు పాల్గొన్నారు

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వెలివిరిసిన స్నేహబంధం

**ఖమ్మం విద్యావిభాగం ఆగస్టు 1(ప్రభాత వార్త):**



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం స్నేహితుల దినోత్సవం ఆనందోత్స వాలతో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తరగతిలోని తమ మిత్రుల చేతికి ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి, మిఠాయిలు తినిపించి తమ స్నేహ బంధాన్ని చాటిచెప్పారు. చిన్నప్పటి నుండి తరగతిలో తమతోపాటు చదువుకుంటూ ప్రతి తరగతిలో తమతో మైత్రి బంధాన్ని పంచుకుంటున్న తమ మిత్రులతో సరదాగా, హుషారుగా గడిపారు. ఫ్రెండ్షిప్ డే వేడుకలతో పాఠశాలలో ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ.. స్నేహబంధానికి సరిహద్దులు లేవని, వర్గ, ప్రాంతీయాలకు అతీతంగా స్నేహబంధం గౌరవం ఎల్లప్పుడూ వెల్లి విరుస్తున్నదని పేర్కొన్నారు. చిన్నప్పుడు ఏర్పడే స్నేహబంధం జీవితాంతం, కలకాలం వెల్లి విరుస్తుందని తెలియజేశారు. పురాణాల కాలం నుండి ఏఐ కాలం వరకు స్నేహబంధం విలువలు పదిలంగా ఉంటున్నాయని, ఇది స్నేహబంధం గొప్పతనాన్ని చాటి చెబుతున్నదని తెలిపారు. తమ పాఠశాలలో మైత్రిబంధం విలువను చాటి చెప్పేందుకు స్నేహితుల దినోత్సవ వేడుకలను నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి భాగస్వామ్యుల య్యేలా ప్రోత్స హిస్తు న్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ పాలే అమృతం..!

## ఆరోగ్యవంతమైన జీవితానికి తల్లిపాలే తొలిమెట్టు.

ఏన్కూరు,ఆగస్టు 01, ప్రభాత వార్త

:ప్రపంచంలో ఏ ఆహారం భర్తీ చేయలేని ఆహారము ఉంటే అది తల్లిపాలు.నవ మాసాలు మోసి..జన్మనిచ్చిన తల్లి.. తన చనుబాల ద్వారా బిడ్డకు జీవాన్ని..ఆరోగ్యాన్ని.. ప్రేమను అందిస్తుంది.అందుకే అమ్మ పాలే అమృతం అని పెద్ద లు చెప్పిన మాటకు శాస్త్రం కూడా మద్దతు ఇస్తుంది.పుట్టిన తొలి గంటలోనే శిశువుకు ముర్రుపాలు ఇవ్వడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి సం వత్సరం ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్స వాలు నిర్వహిస్తూ..తల్లిపాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తున్నారు.ముర్రుపాలే తొలి టీకా.. పుట్టిన బిడ్డకు వచ్చే మొదటి పాలు అయిన ముర్రు పాలల్లో కొలస్ట్రాల్ సమృద్ధిగా ఉంటుంది.ఇది సహజ వ్యాక్సిన్ లా పనిచేసి శిశువునకు వ్యాధి నిరోధక శక్తిని అందిస్తుంది.శ్వాసకోశ వ్యాధులు..డయేరియా..ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిం చడంలో కీలక పాత్ర పోషిస్తుంది.శిశువు మెదడు..కంటి చూపు..శారీరక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు ఇం దులో పుష్కలంగా ఉంటాయి.ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే.. బిడ్డకు పాలిస్తే అందం తగ్గుతుంది..శరీరా కృతి మారిపోతుంది..అనే ప్రచారం పూర్తిగా అపోహ మాత్రమేనని వైద్యు లు స్పష్టం చేస్తున్నారు.తల్లి పాలు ఇవ్వడం వల్ల ప్రసవా నంతరం పెరిగిన బరువు తగ్గేందుకు సహాయ పడటంతో పాటు రొమ్ము క్యాన్సర్..అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.తల్లి ఆరో గ్యానికి..మానసిక ప్రశాంతతకు కూడా ఎంతో మేలు చేస్తుంది. పాలిచ్చేటప్పుడు జాగ్రత్తలు..శిశువును సరియైన భంగిమలో ఒడిలో ఉంచి పాలు పట్టించాలి.పడుకొని పాలు ఇవ్వడం వల్ల ఊపిరి ఆడకపోయే ప్రమాదం ఉండే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి.ప్రతి ఫీడింగ్ అనంతరం బిడ్డను భుజంపై పెట్టి మెల్ల గా తట్టి గాలి బయటకు వచ్చేలా చూడాలని వైద్యులు సూచిస్తున్నారు.అవగాహనతోనే ఆరోగ్యవంతమైన భవిష్యత్తు.ప్రస్తుత కాలంలో ఉద్యోగాలు..జీవనశైలి మార్పులు..అపోహల కారణంగా కొందరు తల్లులు తల్లిపాలకు దూరమ




వుతున్నారు.అలాంటి పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు..వైద్య సిబ్బంది..సమాజం కలిసి బాలింతలకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ప్రతి బిడ్డకు తల్లిపాలు అందేలా చేయడం ద్వారా ఆరో గ్యవంతమైన తరాన్ని నిర్మించవచ్చని వారు పేర్కొంటున్నారు.తల్లికి ప్రయోజనాలు..తల్లులు బిడ్డలకు..చనుబాలు ఇవ్వడం వలన గర్భాధారణ తర్వాత రక్త స్రావం తగ్గడంతో పాటు..త్వరగా కోలుకుం టారు.జీవితాంతం ఆరోగ్యంగా ఉంటారు.చనుపాలు ఇవ్వడం ద్వారా ఊభ కాయం వచ్చే ప్రమాదం కూడా తగ్గు తుంది..గర్భానికి ముందు ఉన్న బరువును తిరిగి పొందగలుగుతారు.తల్లిపాలతో బిడ్డకు లాభాలు.. తల్లిపాలు శిశువునకు సంపూర్ణంగా సంతులిత ఆహారాన్ని అందిస్తాయి..శిశువునకు నాణ్యమైన ప్రోటీన్లు అంది మె దడుకు వికసిస్తుంది..ఈ పాలల్లో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.ఇందులో లాక్టో వల్ల కాల్షియం నిలవలు పెరు గుతాయి.బిడ్డ మనోవికాసానికి తోడ్పడుతాయి..బిడ్డను రక్తహీనత నుండి కాపాడతాయి..మృదువైన మలవిసర్జన కు..మలబద్ధకం సమస్య నివారణకు తోడ్పడతాయి.జీర్ణ మండలాన్ని వృద్ధి చేస్తాయి..తల్లిపాల ద్వారా డయేరియా న్యూ మోనియా వంటి ప్రాణాంతకమైన వ్యాధుల నుండి బిడ్డలను కాపాడుకోవచ్చును..బాల్యంలో..యవ్వనము లో ఊభ కాయ వచ్చే ప్రమాదం చాలా తక్కువ. ముర్రుపాలు అమృతంతో సమానం. డాక్టర్. నంద్యాల బాలకృష్ణ. ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి.అప్పుడే పుట్టిన బిడ్డ యొక్క పేగులకు బలాన్ని ఇచ్చే జీర్ణశక్తిని బాగా ఉంచడంలో ముర్రుపాలు ఎంతో తోడ్పడతా యి.కామెర్లు..విరోచనాల వంటి ప్రమాద కరమైన రోగాలు నుండి కాపాడుతాయని డాక్టర్ నంద్యాల బాలకృష్ణ తెలి పారు.కాన్పు అయిన వెంటనే వచ్చే తల్లిపాలు చక్కగా..పసుపు రంగులో ఉంటాయి.వీటినే ముర్రుపాలు లేదా కొల స్ట్రామ్ అంటారు.ఇందులో ప్రోటీన్లు..విటమిన్ ఏ..బిలతోపాటు తగినంత ఐరన్ కూడా



ఉంటూ..రోగ నిరోధక శక్తి పెంచే గుణము ఎక్కువగా ఉంటుందన్నారు.ముర్రిపాలు బిడ్డకు సంజీవని వంటివి అని ఇవి అమృతంతో సమాన మని ఆయన తెలిపారు.కాన్పు రాగానే వచ్చే ముర్రుపాలు బిడ్డకు..తప్పక తాగించాలి.దీనివలన పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయి.తల్లికి లేదా బిడ్డకు ఒకవేళ ఒంట్లో బాగా లేకపోయినా బిడ్డకు పాలు ఇవ్వడం మానరాదు.బిడ్డకు ఒకవేళ విరోచనాలు వచ్చిన తప్పకుండా తల్లి పాలే ఇవ్వాలి.తల్లి ఎల్లప్పుడూ తగినంత సంతు లిత ఆహారం తీసుకోవాలి.ఎట్టి పరిస్థితుల్లో ఆరు నెలల లోపు బిడ్డకు సీసా పాలు త్రాగించరాదు.పుట్టిన బిడ్డ నుం చి..ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలి.6 నుండి 8 నెలల వరకు తల్లిపాలు పాలుతో పాటు మూడుసార్లు పై ఆహారం ఇవ్వాలి.9 నుండి 11 నెలల వరకు తల్లి పాలతో పాటు నాలుగు సార్లు పై ఆహారం ఇవ్వాలి.గ్రామంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్నాం. నంశీల. అంగన్వాడి టీచర్.ఏన్కూరు.తల్లిపాల వారోత్స వాలను గ్రామంలో నిర్వహిస్తున్నాము.ప్రతి ఇంటికి తిరిగి..గ్రామంలో ఉన్న బాలింతలు..గర్భిణీల తో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక వైద్య సిబ్బంది సమన్వయంతో తల్లి పాల విశిష్టత..అంగన్వాడి ఆధ్వర్యంలో అందిస్తున్న పౌష్టికాహారము ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాము.తల్లిపాల వల్ల తల్లి బిడ్డకు కలిగే లాభాలను వివ రించడానికి అన్ని విధాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పుట్టిన బిడ్డకు అరగంటలోపు పాలు పడితే ఆ బిడ్డ జీవితాంతం ఆరోగ్యంగా ఉంటుందని అవగాహన కల్పిస్తున్నాము. తల్లిపాలలో ఔషధ గుణాలు ఉంటాయి.ఆంధ్ర వాణి.అంగన్వాడి టీచర్.లచ్చగూడెం.తల్లి బిడ్డకు ముర్రుపాలు ఇవ్వడం వలన తల్లికి..బిడ్డకి ఇద్దరికీ ఎంతో ఉపయోగకరం.తల్లిపాలలో అనేక ఔషధ గు ణాలు ఉంటాయి.ఈ విషయాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరికి తల్లిపాల ఉపయోగాలను వివరిస్తున్నాము.తల్లి అమృ తంతో సమానం.అందుకే పిల్లలు పుట్టగానే తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని గర్భిణీల సమయంలోనే అవ గాహన కల్పిస్తున్నాము.అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు ఇచ్చిన సూచనలు సలహాలు పాటిస్తే తప్పకుండా తల్లి.. బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉంటారు.

## జైల్ బరోను జయప్రదం చేయాలి

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

10న నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి అన్నారు. శనివారం గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన మూడు సంఘాల ఉమ్మడి సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ బీజేపీ నాయకత్వం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలపై భారాలు మోపుతూ అదానీ అంబానీలకు ఊడిగం చేస్తున్నారని, దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి పండించిన పంట కు సరైన గిట్టుబాటు ధరలు కల్పించక పోవవడమే కాకుండా రైతాంగానికి ఇచ్చే ఎరువులపై సబ్సిడీని ఎత్తివేసి భారాలు మోపుతున్నదని అన్నారు. రైతు వ్యతిరేక నల్లచట్టలకు వ్యతిరేకంగా చేసిన ఆందోళనకు తలొగ్గి నల్లచట్టలను రద్దు చేసే సందర్భంలో పార్లమెంట్ లో పంటలకు మద్దతు ధరల చట్టాన్ని తీసుకు వస్తామని వ్రాతపూర్వక హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చి 5సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి తో ఆగస్టు 10న నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు జరుగు జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు కత్తి పెద్ద కట్టయ్య, పెండ్యాల సారయ్య, భషిక మొగిలి, మలహల్ రావు జింకల చంద్రమౌళి, పతకాల బాబు, కమతం వెంకటేశ్వర్లు, విజయ, స్వప్న,అశోక్, స్వామి పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరచాలి

ఖానాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త

విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేయాలని ఎంపిడివో అద్వేత, ఎంఈవో చరణ్‌సింగ్‌లు అన్నారు. శనివారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశంలో పాఠశాలల వార్షిక ప్రణాళిక అమలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాలల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.ప్రభుత్వం నిర్దేశించిన విద్యా లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పాఠశాల ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, వార్షిక ప్రణాళికలో నిర్దేశించిన కార్యక్రమాలు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా తరగతి గదిలో స్పష్టమైన ఫలితాలు కనిపించేలా అమ లు చేయాలనిసూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని తెలిపారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, శ్రీదేవి, భద్రయ్యలతో పాటు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఎంపీడీవోను నియమించాలి

నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

నల్లబెల్లి మండలానికి రెగ్యులర్ ఎంపీడీవోను నియమించాలని రిజిస్టర్ పోస్టు ద్వారా జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని పంపించినట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. 37,909 జనాభా కలిగిన నల్లబెల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయి ఎంపీడీవో రెగ్యులర్ లేకపోవడం వల్ల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ వాపోయారు,

## ఇందిరమ్మ కమిటీకి సర్పంచులను చైర్ పర్సన్‌గా నియమించాలి



ఖ-ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఇందిరమ్మ కమిటీకి స్థానిక సర్పంచినం చైర్పర్సన్ గా కొనసాగించాలని ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో స్థానిక ఇన్చార్జి ఎంపీడీవో అంబాల శ్రీనివాస్ రావుకు ఆ సంఘం మండల అధ్యక్షుడు పులి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచులు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం సభ్యులు మాట్లాడుతూ వెంటనే ఇందిరమ్మ కమిటీకి సర్పంచ్లను చైర్పర్సన్లుగా ఇన్చార్జి ఎంపీడీవోను నియమించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి జాటోత్ రవి చిన్న రాథోడ్. వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చుక రవి, ఉపాధ్యక్షులు

# బురదమయంగా రేసులబోడుతండా రహదారి

**-పట్టించుకోని నాయకులు, అధికారులు**

**-ఇబ్బందులు పడుతున్న తండా వాసులు**

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

రహదారి బురదమయంగా మారడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్న దుస్థితి మండ లం లోని రామన్నకుంట తండా గ్రామ శివారు రేసులబోడుతండాలో నెలకొంది. రేసుల





బోడుతండా వాసులు ఈ దారిగుండానే రామన్నకుంట మీదుగా ప్రధాన రహదారి నెక్కొండ, చెన్నారావుపేట రహదారికి చేరుకుంటారు. కాగా ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డంతా గుంతల మయంగా బురద కూపంగా మారిందంటున్నారు. నీరు నిలిచి అడుగడుగున గుంతలు ఏర్పడ్డాయన్నారు. నిత్యం ఇదే దారిగుండా వెళ్లే విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు పడరాని పాట్లు పడుతున్నారు. రాత్రి పూజల ప్రయాణం కడు దయనీయంగా మారిందంటున్నారు. ఇదే విషయంపై పలుమార్లు అధికారులకు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. అత్యవసర వేళలో



వెళ్లాలంటే బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయంటు న్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ప్రతినిధి కట్టా సతీష్, ఆర్ఎల్డీ స్టూడెంట్స్ వింగ్ అధ్యక్షుడు గూగులోత్ పృథ్వీనాయక్, చంద్రుగొండ మండల అధ్యక్షుడు వీరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కట్టా సతీష్ మాట్లాడుతూ... విద్యార్థులు పోటీ పరీక్షలకు క్రమశిక్షణతో సిద్ధమై, ముఖ్యమైన అంశాలను నోటు పుస్తకాలలో రాసుకొని పదేపదే పునశ్చరణ చేయాలని సూచించారు. కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద విద్యార్థులకు విద్యా పరంగా తోడ్పాటు అందించడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి. మణి మృదుల, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తల్లిపాలు అమృతం తల్లిపాల వారోత్సవాలలో కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంలాంటివని, పిల్లలమానసిక, శారీరక అభివృద్ధికి తల్లిపాలు ఎంతో ప్రధానం అని కార్పొరేటర్ జల్లి శ్రీ లక్ష్మీ అన్నారు. అందుకే తల్లిపాలు బిడ్డకు సంపూర్ణఆహారంగా పరిగణిస్తారు. శనివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ రైటర్ బస్తీ గొల్లగుడెంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రసవించిన వెంటనే వచ్చే ముర్రుపాలు బిడ్డకు వ్యాధినిరోధక శక్తిని ప్రసాదించే తొలి సహజ టీకాగా పనిచేస్తాయని వివరించారు. పోతపాల కన్నా తల్లిపాలు తాగే పిల్లలు బలంగా , తెలివిగా ఉంటారన్నది నిరూపితమైందని స్పష్టం చేశారు. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నా , వజ్ర సమానమైన రోగ నిరోధక శక్తిని పొందాలన్నా.. తల్లి పాలు పట్టించాల్సిందే అన్నారు. అనంతరం డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనిన మాట్లాడుతూ... ఐసీడీఎస్ అధికారులు పూర్తి బాధ్యతతో చేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలపరిధిలో ప్రతి గర్భిణి, బాలింత లఇంటికి వెళ్లి తల్లిపా లప్రాధాన్యంపై ప్రత్యే కసమావేశాలు, అవగాహ నకార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సిడిపిఓ పద్మశ్రీ మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపచతల్లిపా లవారోత్సవాలు నిరహించడం జరుగుతుంది అన్నారు. ర్యాలీలు, మహిళలు, కుటుంబపెద్దలతో ప్రతిజ్ఞచేయిస్తారని, పోషకాహారంపై అవగాహ నకల్పిస్తారనీ చెప్పారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి ప్రచారకార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్త్రీ శిశు సంక్షే మశాఖపీడీ హేనాసుజన మాట్లాడుతూ... వారోత్సవా లనిర్వహణను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, కార్యక్రమా లనిర్వహణపై ఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరోజిని, సిబ్బంది, వివిధ విభాగాల సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, స్థానిక తల్లులు, మహిళలు పాల్గొన్నారు.




## తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన జీఎం కు సన్మానం

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**



తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ను ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం టీబీజీకేస్ యూనియన్ నాయకులని ఆత్మీయంగా పలకరించడం జరిగినది. కొత్తగూడెం ఏరియా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ , ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు, బోరింగ్ శంకర్, కాగితపు విజయ్ ,గిన్నారపు మహేందర్, మాదాసు ఈశ్వరరావు ,ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రాజేష్ , కిష్టారం పిట్ సెక్రటరీ కే ఆంజనేయులు ,ఆరే దివ్య, అనుదీప్, ఎన్ శంకర్, దేవ్ సింగ్ , కిరణ్ కుమార్, గంధమల్ల దుర్గ, తిరుపతి ,విద్యాసాగర్, రంజిత్, రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలి

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటి వరకు పేద విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ చేయకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంతో పాటే పుస్తకాలు, యూనిఫామ్‌లు, బూట్లు, బెల్టులు అందించాలని ప్రభుత్వమే నిబంధన పెట్టిందని, కానీ ఈ ఏడాది జూన్‌లో స్కూళ్లు తెరిచినా ఆగస్టు వచ్చినా ఇంకా చాలా మంది విద్యార్థులు చిరిగిన బట్టలతో, పాత యూనిఫామ్‌లతోనే బడికి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, బంజారా, గిరిజన ప్రాంతాల్లోని పేద తల్లిదండ్రులు కొత్త యూనిఫామ్‌లు కొనలేని పరిస్థితిలో ఉన్నారని, ప్రభుత్వం ఇచ్చే ఒకే ఒక్క సహాయం కూడా సకాలంలో అందకపోవడం వల్ల పిల్లల చదువులపై ప్రభావం పడుతోందని ఆయనఅన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని, వెంటనే నిధులు విడుదల చేసి పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండల అధ్యక్షులు గూగులోత్ రమేష్ నాయక్, పాల్వంచ టౌన్ అధ్యక్షులు కార్తీక్ నాయక్ పాల్గొన్నారు.

## రవి బాలనికేతన్ హైస్కూల్ 1999-2000 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

### జిల్లా కలెక్టర్ అంకిత్ కు ఆహ్వానం పలికిన ఎన్ఆర్ఐ

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**




రవి బాలనికేతన్ హైస్కూల్ కొత్తగూడెం 1999-2000 పదో తరగతి విద్యార్థుల 25వ వార్షిక సిల్వర్ జూబ్లీ అలుమ్ని మీట్ సందర్భంగా నిర్వహించనున్న వేడుకలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను శనివారం ఎన్ఆర్ఐ, అలుమ్ని ప్రతినిధి గణేష్ కుప్పాల మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణేష్ కుప్పాల మాట్లాడుతూ... 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు దేశ విదేశాల నుంచి ఒకే వేదికపై కలుసుకుని తమ పాఠశాల జ్ఞాపకాలను పంచుకునేందుకు ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సిల్వర్ జూబ్లీ అలుమ్ని మీట్ 2026 ఆగస్టు 9 (ఆదివారం) ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు కొత్తగూడెంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించబడనుందని, ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆహ్వానితులు పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పరస్పర అనుబంధాలను మరింత బలోపేతం చేసుకోనున్నారు. "రీ కనెక్ట్ - రీ కలెక్ట్ - రీ జోయిస్" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి 1999-2000 బ్యాచ్‌కు చెందిన ప్రతి పూర్వ విద్యార్థి హాజరుకావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం సామాజిక సేవ చేయాలి

### డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల, కార్పొరేటర్ విమలదేవి

**పాల్వంచ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగులు తమ పదవి విరమణ అనంతరం సమాజ సేవ చేస్తూ అందరికీ సహాయ పడాలని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కె.టి.పి.ఎస్ 5, 6 దశలలోని 7 వ దశలోని ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. కె.టి.పి.ఎస్ 5, 6 దశల్లో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా పని చేస్తున్న పర్వత రామారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న కొల్లు వెంకటేశ్వరరావు, 7వ దశలో 1గ్రేడ్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న సముద్రాల రాంబాబు, 2 గ్రేడ్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న సయ్యద్ యాకూబ్, ప్లాంట్ అటెండెంట్ గా పనిచేస్తున్న చిటికెన నాగేశ్వరరావు, శుక్రవారం రాత్రి పదవి విరమణ పొందారు. వీరి పదవీ విరమణ సందర్భంగా కె.టి.పి.ఎస్ కర్మాగారాల్లో జరిగిన రిటైర్మెంట్ ఫంక్షన్ లో కొత్వాల తో పాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలదేవి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఉద్యోగులు సంపాదించిన దానిలో కొంతమేర తోటి వారికి సహాయ పడాలన్నారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు, పలువురు ఇంజనీర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## డివిజన్ లో పర్యటించిన కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

**పాల్వంచ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత పాల్వంచ 46వ డివిజన్ లో కార్పొరేటర్ కొత్వాల విమలదేవి విస్తృతంగా పర్యటించారు. శనివారం డివిజన్ లోని గడియకట్ట, నాయుడుపేట లో పైప్ లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. శ్రీ వెంకటేశ్వర దేవాలయం పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను, బోర్ల మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ... పాత పాల్వంచలో 46వ డివిజన్ లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలకు ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విమలాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది యూసూబ్, జాకీర్, కృష్ణ గ్రామస్తులు మసనం శరత్, సాగర్, పాశం పార్వతమ్మ, వనమా రమణయ్య, బర్ల ప్రమీల, తలారి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.